

తెరపైకి మళ్లీ జిల్లాల పునర్వ్యవస్థీకరణ.

# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక



బ్లోఅవుట్ ఘటనపై మంత్రి అచ్చెన్నాయుడు పర్యవేక్షణ

సంపుటి : 03 సంచిక : 323 ఎడిటర్ : ఈశ్వరయ్య పేజీలు : 08, బుధవారం 07-01-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam, VishakaPatanam, Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,

## సంవత్సరాలు మారుతున్నా

# జాబ్ క్యాలెండర్ కు దిక్కులేదు

### ఏటా జనవరి వస్తోంది.. పోతుంది : వైయస్ షర్మిల

- కూటమి ప్రభుత్వం నిరుద్యోగులనుద మోసం చేస్తోందని షర్మిల విమర్శ
- రెండేళ్లుగా జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేదని ఫైర్
- ఇది జాబ్ క్యాలెండర్ కాదు, జోక్ క్యాలెండర్ అంటూ ఎద్దేవా
- రాష్ట్రంలో 2 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని వ్యాఖ్య
- తక్షణమే ఉద్యోగాల భర్తీకి షెడ్యూల్ విడుదల చేయాలని డిమాండ్



ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అధికారంలోకి వచ్చి మిగతా 2లో

## మరోసారి ఆసుపత్రిలో అడ్మిట్ అయిన సోనియాగాంధీ



- దగ్గు, శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్న సోనియా
- సర్ గంగారామ్ ఆసుపత్రిలో చేరిక
- సోనియా ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందన్న వైద్యులు

కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు, రాజ్యసభ ఎంపీ సోనియా గాంధీ మరోసారి అనారోగ్యానికి మిగతా 2లో

## ప్రభుత్వ తీవ్ర దురహంకారం, ప్రమాదకర స్వభావం బట్టబయలైంది...

### రాష్ట్రాన్ని అరాచక రాజ్యంగా మార్చారు

- ప్రజాస్వామ్యాన్ని చంద్రబాబు దారుణంగా ఖూనీ చేసి ఎన్నికలను బల ప్రదర్శనకు వేదికగా చేశారు
- పోలీసులు టీడీపీ చేతిలో కీలుబొమ్మలై ప్రజాస్వామ్యాన్ని కాపాడడంలో విఫలమవుతున్నారు
- ఎన్నికల ప్రక్రియను అనుకూలంగా మార్చుకోవడం టీడీపీ ప్రభుత్వంలో సర్వసాధారణమైంది
- ఈ సర్కారు ఎంతటి అధికార దుర్వినియోగం చేస్తోందో తేటతెల్లం అవుతోంది



సాక్ష, అమరావతి: ఎంపీపీ ఉప ఎన్నికల్లో కూటమి ప్రభుత్వ దౌర్జన్యాలపై వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టపగలే ప్రజాస్వామ్యం ఖూనీ అయ్యిందని మండిపడ్డారు. మిగతా 2లో

## మీరు కూడా మరో నలుగురిని కనండి



- కొందరు అధిక సంతానం ద్వారా దేశాన్ని పాకిస్థాన్‌లా మార్చాలని అనుకుంటున్నారన్న నవనీత్ కౌర్ రాణా
- హిందువులు కూడా ముగ్గురు, నలుగురు పిల్లలను కనాలని వినతి
- మీకు నచ్చిన విధంగా పిల్లలను కనండి.. మిమ్మల్ని ఎవరు ఆపుతున్నారన్న అసదుద్దీన్ ఒవైసీ

భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నాయకులకు, ఆల్ ఇండియా మజ్లిస్-ఎ-ఇత్తెహాదుల్ ముస్లిమీన్ (ఎంఐఎం) ఎంపీ అసదుద్దీన్ ఒవైసీకి మధ్య మరోసారి వాగ్వాదం మిగతా 2లో

## వాటి కొనుగోలుపై

# 25 శాతం డిస్కౌంట్

### ఈవీ ఛార్జింగ్ స్టేషన్ల పెంపునకు చర్యలు: పొన్నం

### లక్ష ఈవీ వాహనాలు అమ్ముడుపోయాయి

### ఉద్యోగులకు 20 శాతం డిస్కౌంట్

- పీఎం ఈ డ్రైవ్ కింద 575 ఆర్టీసీ బస్సులు నడుస్తున్నాయని త్వరలోనే కొత్తగా 2800 ఈవీ బస్సులు వస్తున్నాయని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు.
- వాటితో పాటు వరంగల్ మున్సిపాలిటీకి 100, నిజామాబాద్ మున్సిపాలిటీకీ కేంద్ర ప్రభుత్వ స్కీమ్ ద్వారా 50 బస్సులు రాబోతున్నాయని తెలిపారు.
- తాము అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ఈవీ (ఎలక్ట్రిక్ వెహికల్) పాలసీని ని తీసుకువచ్చామని వెల్లడించారు.
- ఈ ఏడాది కాలంలో లక్ష ఈవీ వాహనాలు అమ్ముడుపోయాయన్నారు.
- ఈవీ వాహనాల బ్యాటరీ సామర్థ్యం పెంపునకు కంపెనీలు చర్యలు తీసుకుంటున్నాయని, చార్జింగ్ స్టేషన్ల సంఖ్య కూడా పెంచేలా చర్యలు చేపట్టామన్నారు.
- ఈవీ పాలసీ కింద తయారీదారులు, డీలర్లతో భేటీ ఏర్పాటు చేశామని ఈవీ వాహనాల రాయితీ అమలుతో రూ. 900 కోట్ల పన్ను ప్రభుత్వానికి నష్టం జరిగినప్పటికీ ఈవీ పాలసీ ముందుకు తీసుకుపోవాలని ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పామన్నారు.
- ప్రభుత్వ ఉద్యోగులు ఈవీ వాహనాలు కొనుగోలు చేస్తే 20 శాతం తగ్గింపు ఇవ్వాలని కంపెనీలను ఈ సందర్భంగా కోరామని చెప్పారు.



పీఎం ఈ డ్రైవ్ కింద 575 ఆర్టీసీ బస్సులు నడుస్తున్నాయని త్వరలోనే కొత్తగా 2800 ఈవీ బస్సులు వస్తున్నాయని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు.వాటితో పాటు వరంగల్ మున్సిపాలిటీకి 100, నిజామాబాద్ మున్సిపాలిటీకీ కేంద్ర ప్రభుత్వ స్కీమ్ ద్వారా 50 బస్సులు రాబోతు న్నాయని తెలిపారు. మంగళవారం శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో మాట్లాడిన మంత్రి.. తాము అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ఈవీ (ఎలక్ట్రిక్ వెహికల్) పాలసీని తీసుకువచ్చామని వెల్లడించారు. ఈ ఏడాది కాలంలో లక్ష ఈవీ వాహనాలు అమ్ముడుపోయాయన్నారు. ఈవీ వాహనాల బ్యాటరీ సామర్థ్యం పెంపునకు మిగతా 2లో

## మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు ఈవీలనే ఉపయోగించాలి



- కాలుష్యం తగ్గాలంటే ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరగాలన్న కాటిపల్లి
- ఈవీల వినియోగం పెంచేందుకు కేంద్రం సబ్సిడీ ఇస్తోందని వెల్లడి
- రోడ్ ట్యాక్స్, వెహికిల్ ట్యాక్స్ మినహాయిస్తూ ప్రభుత్వం ప్రోత్సహించాలని సూచన

ఎలక్ట్రిక్ వాహనాల వినియోగంపై బీజేపీ కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి కీలక సూచనలు చేశారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారులు ఎలక్ట్రిక్ వాహనాలను (ఈవీ) వినియోగించాలని ఆయన అభిప్రాయపడ్డారు. తెలంగాణ శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన ఈ అంశంపై మాట్లాడారు. కాలుష్యం తగ్గాలంటే ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరగాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఈవీల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు మిగతా 2లో

## నేను చాలా మంచివాడిని.. అన్యాయంగా కిడ్నాప్ చేశారు.




వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురో, అతని భార్య సిలియా ఫ్లోర్స్‌ను హెల్లర్ స్టెయిన్‌లోని మాన్‌హట్టన్ కోర్టులో హాజరుపరిచారు.

వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురో, అతని భార్య సిలియా ఫ్లోర్స్‌ను హెల్లర్‌స్టెయిన్‌లోని మాన్‌హట్టన్ కోర్టులో హాజరుపరిచారు. 92 ఏళ్ల న్యాయమూర్తి ఆల్విన్ హెల్లర్‌స్టెయిన్ ఎదుట ఇద్దరిని నిలబెట్టారు.ఈ సందర్భంగా నార్కో-టెర్రరిజం, ఇతర ఆరోపణల్లో మిగతా 2లో

## ట్రంప్ గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకుంటే.. నాటో అంతమయినట్టే

- గ్రీన్‌లాండ్‌పై కన్నేసిన డొనాల్డ్ ట్రంప్
- 20 రోజుల్లో గ్రీన్‌లాండ్ గురించి మాట్లాడదామని వ్యాఖ్య
- తమ రాజ్యంలోని భూభాగాన్ని ఆక్రమించే హక్కు అమెరికాకు లేదన్న డెన్మార్క్ పీఎం



వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోను, ఆయన భార్యను యూఎస్ డెల్టా ఫోర్సెస్ బందీ చేసి అమెరికాకు తీసుకెళ్లిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం వారిద్దరూ అమెరికాలోని డిటెన్షన్ సెంటర్ లో ఉన్నారు. వెనెజువెలా తర్వాత ఇప్పుడు గ్రీన్‌లాండ్ పేరు మళ్లీ చర్చనీయాంశంగా మారింది. మిగతా 2లో

## భారీ భూకంపానికి చిగురుటాకులా వణికిన జపాన్?

- రిక్టర్ స్కేలుపై 6.2 పాయింట్ల తీవ్రత నమోదు
- ఊగిపోయిన భవనాలు, మెట్రో రైల్ స్టేషన్లు
- ప్రాణనష్టం జరగలేదని అధికారుల వెల్లడి



జపాన్ లో భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 6.2 గా నమోదైంది. మంగళవారం ఉదయం పదిన్నర గంటల ప్రాంతంలో ఒక్కసారిగా భూమి కంపించింది. మిగతా 2లో

## వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఈ సమస్య



- సుబ్బరాయసాగర్ ప్రాజెక్టుకు నీరు ఎప్పుడో రావాల్సిందన్న జేసీ
- వైసీపీ పాలకులు గేట్లు కనీసం గ్రీజు కూడా పూయలేదని మండిపాటు
- పెద్దారెడ్డి, ఆయన కొడుకులు ఎక్కడకు వెళ్లారని ప్రశ్న

అనంతపురం జిల్లాలో సుబ్బరాయసాగర్ ప్రాజెక్ట్‌కి నీటి విడుదలలో ఆలస్యం జరిగిందని, అది గత మిగతా 2లో

## ఏ చిన్న పొరపాటు తావివ్వకుండా మంత్రులు, అధికారులు

# బాధ్యత తీసుకోవాలి

### 13 పైసలు విద్యుత్ ఛార్జీలు తగ్గించాం

### రాజధాని రైతుల సమస్యల పరిష్కారానికి సీఎం స్పెషల్ ఫోకస్

### అందుకే డేటా సెంటర్లు వచ్చాయి..

- ప్రముఖ పరిశ్రమల పెట్టుబడులు వచ్చాయి
- 2025 సంవత్సరంలో విద్యుత్ రంగంపరంగా అద్భుతంగా పని చేశామని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.
- గత వైసీపీ ప్రభుత్వం ట్రూఅప్ పేరిట చార్జీలను పెంచితే కూటమి ప్రభుత్వం పాలనలో ట్రూడౌన్ చేస్తున్నాం అన్నారు.
- అందులో భాగంగా యూనిట్ కు 13 పైసలు ఛార్జీలను తగ్గించగలిగాం అన్నారు. మంగళవారం నిర్వహించిన 14వ ఎస్ఐపీబీ సమావేశానికి సీఎం అధ్యక్షత వహించారు.
- సమావేశంలో మంత్రులు నారా లోకేష్, అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, గొట్టిపాటి రవి, అనగాని సత్యప్రసాద్, నారాయణ, టీజీ భరత్, కందుల దుర్గేష్, బీసీ జనార్దన్ రెడ్డి, వాసంశెట్టి సుభాష్, సీఎస్ విజయానంద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.
- 2029 నాటికి విద్యుత్ కొనుగోలు ధరను రూ. 3.70కు తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ప్రకటించారు.
- ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం పడకుండా చూడడం తనకు చాలా సంతోషాన్నిచ్చిందన్నారు.

టాటా, జిందాల్, బిర్లా, అదానీ, రిలయెన్స్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి ప్రముఖ సంస్థలు ఏపీలో పెట్టుబడులు పెట్టాయని గుర్తు చేశారు.



2025 సంవత్సరంలో విద్యుత్ రంగంపరంగా అద్భుతంగా పని చేశామని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ట్రూఅప్ పేరిట చార్జీలను పెంచితే మిగతా 2లో

## వింజమూరు ఎంపీపీ ఎన్నిక అప్రజాస్వామికం



- రాష్ట్రంలో కూటమి పాలన అరాచకాలు వింజమూరు ఎంపీపీ ఎన్నిక ఘటనతో పరాకాష్టకు చేరాయని వైఎస్సార్‌సీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి విమర్శించారు.
- ఆయన ఏమన్నారంటే.. "గతంలో వైఎస్సార్‌సీపీ తరఫున వింజమూరు ఎంపీపీగా ఉన్న వ్యక్తిపై అవిశ్వాసాన్ని ప్రకటించి టీడీపీ నేతలు బలవంతంగా పదవి నుంచి దించారు. మిగతా 2లో

## జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుంకవిల్లి రాజు



**కాకినాడ జిల్లా జగ్గంపేట జనవరి 06 (అఖండ భూమి న్యూస్):** స్థానిక రావులమ్మ నగర్ లోని టిడిపి కార్యాలయంలో కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన జగ్గంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుంక విల్లి రాజారావు (రాజు) ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా సోదర సమానులు జ్యోతుల నవీన్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి నూతన శుభాకాంక్షలు తెలియజేశానని నూతన సంవత్సర వేడుకలకు దూరంగా ఉండి కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి వారి దర్శనం చేసుకున్నారని ఆయన మంగళవారం జగ్గంపేట చేరుకున్న సందర్భంగా వారిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి చేశామని ఆయనకు ఆ భగవంతుని ఆశీస్సులతో నిత్యం ఆయురారోగ్యాలతో కాకినాడ జిల్లా అభివృద్ధికి కూడా మా ప్రియతమ నాయకులు జ్యోతుల నెహ్రూ ఆశీస్సులతో ఈ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని కోరుకుంటున్నామని సుంక విల్లి రాజు అన్నారు.

## సూర్య దేవాలయ అన్నదాన షెడ్డు నిర్మాణానికి కంబాల లక్ష రూపాయల విరాళం



**గోకవరం, జనవరి 06 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం పరిధిలో హిందూ ధర్మ పరిరక్షణకు, ఆలయాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు మరోసారి తన సేవాభావాన్ని చాటుకున్నారు. గోకవరం గ్రామ శివారులో, రాజమహేంద్రవరం వెళ్లే ప్రధాన రహదారి సమీపంలో నూతనంగా నిర్మాణంలో ఉన్న సూర్య దేవాలయానికి అనుబంధంగా ఏర్పాటు చేస్తున్న అన్నదాన షెడ్డు నిర్మాణానికి ఆయన లక్ష రూపాయల విరాళం అందజేశారు. తోట సాయిబాబు, అక్షంతల రాజా ఆధ్వర్యంలో సూర్యా పీఠం ట్రస్ట్ నిర్వహణలో నూతనంగా నిర్మిస్తున్న సూర్య దేవాలయ ప్రాంగణంలో భక్తులకు నిత్య అన్నదానం అందించేందుకు ప్రత్యేక షెడ్డు నిర్మాణాన్ని చేపట్టారు. ఈ నిర్మాణానికి సహకరించాలని ట్రస్ట్ నిర్వాహకులు కంబాల శ్రీనివాసరావును కోరగా, ఆయన స్పందించి సోమవారం రాత్రి లక్ష రూపాయల చెక్కును నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఆలయాల అభివృద్ధి, ధార్మిక కార్యక్రమాలకు తనవంతు సహకారం ఎప్పటికీ కొనసాగుతుందని తెలిపారు. ఇప్పటికే మూడు నియోజకవర్గాల్లో వందలాది ఆలయాల అభివృద్ధికి, నూతన ఆలయాల నిర్మాణాలకు కోట్ల రూపాయల మేర ఖర్చు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. భక్తుల ఆధ్యాత్మిక శ్రేయస్సే లక్ష్యంగా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు దోసపాటి సుబ్బారావు, మండే గౌతమ్, ధార శ్రీను, శివతో పాటు పలువురు భక్తులు పాల్గొని కంబాల శ్రీనివాసరావును అభినందించారు. సూర్య దేవాలయ అభివృద్ధికి అందించిన ఈ విరాళం స్థానికంగా ప్రశంసలు అందుకుంటోంది.

## లోక కళ్యాణార్థం లక్ష్మ గణపతి హెూమం ఉ కంబాల ఆధ్వర్యంలో ఘన నిర్వహణ







**గోకవరం, జనవరి 06 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలంలో సంకష్టహర చతుర్థి పర్వదినాన్ని పురస్కరించుకుని లోక కళ్యాణం, ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా లక్ష్మ గణపతి హెూమం ఘనంగా నిర్వహించారు. గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం ప్రాంగణంలో విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం మంగళవారం భక్తి శ్రద్ధలతో సాగింది. అర్చకులు డాక్టర్ వల్లూరి జగన్నాధరావు శర్మ వేదోక్త విధానంలో లక్ష్మ గణపతి హెూమాన్ని నిర్వహించారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని, ఏటా పాడి పంటలు సమృద్ధిగా పండాలని, అన్నదాతలు, వ్యాపారస్తులు, కార్మికులు, కర్షకులు సహా అన్ని వర్గాల ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక సంకల్పంతో ఈ హెూమం నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ, ప్రతి నెలా లోక కళ్యాణార్థం లక్ష్మ గణపతి హెూమాన్ని క్రమం తప్పకుండా నిర్వహిస్తూ ప్రజల సంక్షమం కోసం ప్రార్థనలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల ద్వారా సమాజంలో శాంతి, ఐక్యత, సానుకూలత పెంపొందించడమే లక్ష్యంగా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, సిబ్బంది, భక్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని హెూమంలో భాగస్వాములయ్యారు. భక్తి వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమం పాల్గొన్న వారిలో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపింది.

## ప్రధాన రహదారిపై ఇరువైపులా ఉన్న మట్టిని తొలగించాలి.

ప్రయాణికులకు,వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చూడాలి..

డి.ఎల్.డి.వో కు వినతి పత్రం అందజేసిన విద్యార్థి, యువజన సంఘం నాయకులు..



**దేవనకొండ జనవరి 06 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రమైన దేవనకొండ నందు స్టేట్ బ్యాంకు నుండి భా భారత్ పెట్రోల్ బంకు వరకు ప్రధాన రహదారిపై ఇరువైపులా ఉన్న మట్టిని తొలగించాలని ప్రయాణికుల ఇబ్బందులను తొలగించాలని ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి_. భాస్కర్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి ఎం.రామాంజనేయులు లు డిమాండ్ చేశారు. మంగళవారం దేవనకొండ దేవనకొండలో డివిజనల్ డెవలప్మెంట్ అధికారి మరియు ఎంపీడీవోను కలసి విద్యార్థి యువజన సంఘాల నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మండల కేంద్రమైన దేవనకొండ ప్రధాన రహదారులపైన ఇరువైపులా మట్టి ఉన్నందువల్ల వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కర్నూల్ రోడ్ లో ప్రధాన రహదారిపై భారత్ పెట్రోల్ బంక్ వరకు రాకపోకలకు ముళ్ళకంపలు ఉండడం వలన వాహనదారులు ఎదురుగా వస్తున్న వాహనాలు ప్రమాదాలు ఏర్పడే పరిస్థితి ఉందన్నారు. అలాగే దేవనకొండ లోని ప్రధాన రహదారిపై ఇరువైపుల ఉన్న మట్టిని, ముళ్లకంపలను తొలగించి వాహనదారులకు ప్రయాణికులకు ఉన్న ఇబ్బందులు తొలగించాలని విద్యార్థి, యువజన సంఘాలుగా కోరారు. అనంతరం డివిజనల్ డెవలప్మెంట్ అధికారి మరియు ఎంపీడీవో లకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరాంజి, శంకర్, బాషా, బీసన్న తదితరులు పాల్గొన్నారు.

## పదవతరగతి విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ ఉ చైల్డ్ హుడ్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ సేవాభావం



**గోకవరం, జనవరి 06 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం పరిధిలో విద్యే భవిష్యత్తుకు బాట వేస్తుందన్న నినాదాన్ని కార్యరూపంలోకి తీసుకువస్తూ చైల్డ్ హుడ్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ (సిఎఫ్ఎఫ్) మరో సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. గోకవరం మండలం జిల్లా పరిషత్ హైస్కూల్లో మంగళవారం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్‌ను అందజేసింది. స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో 1986ఉ87 విద్యా సంవత్సరం పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు స్థాపించిన ఈ ఫౌండేషన్, ప్రస్తుత విద్యార్థుల విద్యా ప్రగతే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ (యుటిఎఫ్) రూపొందించిన నాణ్యమైన స్టడీ మెటీరియల్‌ను మొత్తం 150 మంది పదవ తరగతి విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిఎఫ్ఎఫ్ సభ్యులు మాట్లాడుతూ, విద్యార్థులు అందించిన స్టడీ మెటీరియల్‌ను సమర్థంగా వినియోగించుకుని రాబోయే పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఆర్థిక పరిస్థితులతో సంబంధం లేకుండా ప్రతి విద్యార్థి విద్యలో ముందుకు సాగాలనే ఉద్దేశంతో ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ హుడ్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ సభ్యులు జి. గంగాభవాని, జి. బాలకోటేశ్వరరావు, ఎం. ఆనంద్_. అప్పారావు, సిహెచ్. త్రినాథ్. శ్రీనివాసరావు, వై. శ్రీనివాసరావు, వైవియస్ గణేష్ పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపా ధ్యాయులు టి.ఎస్.ఎన్. రెడ్డి, ఉపాధ్యాయులు కార్యక్రమానికి సహకరించి ఫౌండేషన్ సభ్యులను అభినందించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని చేపట్టిన ఈ కార్యక్రమం స్థానికంగా మంచి స్పందనను పొందింది.

# తారుమారు సంత... సంక్రాంతి శోభ





**జి.మాడుగుల జనవరి 06 (అఖండ భూమి న్యూస్):** సంక్రాంతి పండగకు ఇంకా కొన్ని రోజులే మిగిలి ఉండగానే జి.మాడుగులలో నిర్వహించిన సంప్రదాయ పండగ సంత ఏజెన్సీ ప్రాంతమంతటా పండగ వాతావరణాన్ని తీసుకొచ్చింది. పండగ ఏర్పాట్ల సందడి, బంధువుల పలకరింపులతో సంత ప్రాంగణం జనసంద్రంగా మారింది. అప్పుడే పండగ వచ్చేసిందా అన్నట్లు ఈ సంతలో సంక్రాంతిశోభ కనిపించింది. ఏజెన్సీతో పాటు పరిసర మండలాలు, దూర గ్రామాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో సంత ఉదయం నుంచే కళకళలాడింది. పండగకు అవసరమైన పిండివంటల సామాగ్రి, నువ్వులు, బెల్లం, పప్పులు, వంట నూనెలు, మసాలా దినుసులు, మట్టి పాత్రలు, గృహెూపకరణాలు, దుస్తులు, బొమ్మల దుకాణాలతో సంత అంతటా రద్దీ నెలకొంది. ముఖ్యంగా సంక్రాంతి రోజున సంప్రదాయంగా వండే పులగం కోసం ఉపయోగించే మట్టి కుండలకు విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. సాధారణ రోజుల కంటే అధిక ధర ఉన్నప్పటికీ ప్రజలు ఉత్సాహంగా కొనుగోళ్లు చేయడం కనిపించింది. గ్రామీణ జీవన శైలిని ప్రతిబింబించే ఈ సంతలో సంప్రదాయం, పండగ సంస్కృతి అద్దం పట్టింది. కుటుంబ సమేతంగా వచ్చిన ప్రజలు పిల్లలు, పెద్దలకు కొత్త దుస్తులు కొనుగోలు చేసుకున్నారు. చిన్నారుల ఆటబొమ్మల దుకాణాల వద్ద హర్షాతిరేకాలు, మిఠాయి బండ్ల వద్ద పిల్లల సందడి కనిపించింది. దూరప్రాంతాల నుంచి వచ్చిన బంధువులు, స్నేహితులు సంతలో అనుకోకుండా కలుసుకొని ఆప్యాయంగా పలకరించుకోవడం, సంక్రాంతికి తప్పకుండా గ్రామాలకు రావాలని ఒకరినొకరు ఆహ్వానించుకోవడం సంతకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పెద్దలు నేస్తపు చుట్టాలకు సంప్రదాయంగా నమస్కారాలు పెట్టుకుంటూ పండగ ఆనందాన్ని పంచుకున్నారు. అధిక సంఖ్యలో ప్రజలు హాజరుకావడంతో సంత ప్రాంగణం కిక్కిరిసిపోయింది. అయినప్పటికీ వచ్చిన ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా స్థానిక సర్పంచ్ రాంబాబు, సంత నిర్వాహకుడు ఎం.నాగరాజు, కమిటీ సభ్యులు తాగునీరు, శుభ్రత, వాహనాల పార్కింగ్ వంటి ఏర్పాట్లను పర్యవేక్షించారు. సంతలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ శ్రీనివాసరావు, ఎస్సై సాయిరాం ఆధ్వర్యంలో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. రద్దీ కారణంగా ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చింతపల్లి వైపు నుంచి వచ్చే వాహనాలను నుర్మతి కూడలి నుంచి ఈదులబయలు మార్గం మీదుగా మళ్లించి ట్రాఫిక్‌ను సాఫీగా కొనసాగించారు. దీంతో ఎక్కడా పెద్ద ఇబ్బందులు తలెత్తలేదు. మొత్తంగా జి.మాడుగులలో నిర్వహించిన పండగ సంత ఈసారి కేవలం కొనుగోళ్లకే కాకుండా, బంధుత్వాలు, సంప్రదాయాలు, పండగ సంస్కృతిని గుర్తుచేసే వేదికగా మారింది. ఏజెన్సీ ప్రజలకు సంక్రాంతి పండగను ముందుగానే చేరువ చేస్తూ ఈ సంత ప్రత్యేకతను చాటుకుంది.

# గత పాలకుల అవినీతి చీడతో స్వయం సహాయక సంఘాల ప్రతిష్ట మసకబారకూడదు : ప్రత్తిపాటి






అన్యాయంగా కాజేసిన మహిళా సంఘాల సొమ్ము రికవరీతో పాటు, బాధ్యుల్ని చట్టపరంగా కఠినంగా శిక్షిస్తాం

చంద్రబాబు మానసపుత్రికలైన డ్వాక్రా, మెప్మా సంఘాల పవిత్రత, విశ్వసనీయత కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది

ప్రభుత్వ, ప్రజల పండుగైన సంక్రాంతి శోభ, పల్లెలతో పాటు, పట్టణంలోనూ వెల్లివిరియాలి

సంక్రాంతి, కొండవీడుకోట ఉత్సవాలు, శివరాత్రి వేడుకలతో నియోజకవర్గమంతా సందడే

అనధికార లే అవుట్లతో పట్టణాభివృద్ధికి విఘాతం

సంక్రాంతి సంబరాల నిర్వహణ, పట్టణాభివృద్ధిపై మున్సిపల్ తదితర విభాగాల సమీక్ష సమావేశంలో మాజీమంత్రి ప్రత్తిపాటి.

**చిలకలూరిపేట జనవరి 06 (అఖండ భూమి న్యూస్):** ముఖ్యమంత్రి చంద్రబాబు మానసపుత్రికలైన డ్వాక్రా, మెప్మా స్వయం సహాయ సంఘాలకు గత ప్రభుత్వంలో సోకిన అవినీతి చీడ విషయంలో కూటమిప్రభుత్వం సీరియస్ గా ఉందని, తప్పుచేసిన వారి నుంచి అవినీతిసొమ్ము రికవరీ చేయడంతోపాటు, చట్టపరంగానే వారిని శిక్షస్తుందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు స్పష్టంచేశారు.ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించే సంక్రాంతి సంబరాల నిర్వహణ ఏర్పాట్లు, అక్రమ నిర్మాణాలు, లే అవుట్లు, పట్టణపరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులపై మంగళవారం ఆయన మున్సిపల్, పంచాయతీ సంబంధిత విభాగాలతో మున్సిపల్ కౌన్సిల్ హాల్లో సమీక్ష సమావేశం నిర్వహించారు.

**సంక్రాంతి సంబరాల్ని విజయవంతం చేయండి...**

పల్లె పండుగ అయిన సంక్రాంతిని పట్టణ ప్రజలు కూడా సంతోషంగా జరుపుకునేలా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోందన్నారు. పట్టణంలో కూడా సంక్రాంతి సంబరాలు ప్రజలభాగస్వామ్యంతో ఘనంగా నిర్వహించాలని ప్రత్తిపాటి అధికారుల్ని ఆదేశించారు.

స్వయం సహాయక సంఘాల విశ్వసనీయత అందరిదీ...

డ్వాక్రా, మెప్మా స్వయం సహాయక సంఘాల పవిత్రత, విశ్వసనీయత కాపాడాల్సిన బాధ్యత అధికారులతో పాటు, సభ్యులపైనా ఉందని, ప్రజల్లో, వ్యవస్థల్లో సంఘాలకున్న మంచిని కాపాడాల్సిన బాధ్యత సభ్యలపైనా కూడా ఉందన్నారు. సంఘాల అవినీతిపై ప్రత్యేక దృష్టి పెట్టి, వాటికి పూర్వ వైభవం తీసుకురావాలని జిల్లా కలెక్టర్ సహా, ఇతర ఉన్నతాధికారుల్ని కోరినట్టు ప్రత్తిపాటి చెప్పారు.

**అనధికార లే అవుట్లతో పట్టణాభివృద్ధికి విఘాతం**

బీ.పీ.ఎస్, ఎల్.ఆర్.ఎస్ నిబంధనల పరిధిలోనే పట్టణంలో నిర్మాణాలుండాలని, అలానే ప్రభుత్వం అందిస్తున్న రాయితీలపై సంబంధిత సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలన్న ప్రత్తిపాటి, పట్టణ పరిధిలో వేసే లే అవుట్లన్నీ చట్టపరంగా, నిబంధనలకు అనుగుణంగా ఉండాల్సిందేనని, ప్రజల్ని మోసగించి డబ్బులు కాజేసి తప్పించుకు తిరుగుతాం అనుకునే వారిని ఉపేక్షించబోమని ప్రత్తిపాటి తేల్చిచెప్పారు. అనధికార లే అవుట్ల వల్ల పట్టణాభివృద్ధికి విఘాతం కలుగుతోందన్నారు. మార్చిలోపల ఎట్టిపరిస్థితుల్లో టిడ్కో గృహాల్లో అన్ని పనులు పూర్తికావాల్సిందేనని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. అలానే లబ్ధిదారులు అందరూ మార్చినాటికి ఇళ్లల్లో నివాసముండాల్సిందేనని, గృహాల్లో నివాసముండనివారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ను ప్రత్తిపాటి ఆదేశించారు. పారిశుధ్యం విషయంలో మున్సిపల్ సిబ్బంది పనితీరు ఇంకా మెరుగుపడాలని, ముఖ్యంగా పండుగలు, వర్షాల వేళ ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఎమ్మెల్యే సూచించారు. పార్టీలు, కౌన్సిలర్లతో ప్రభుత్వానికి అనవసరమని, అభివృద్ధి, ప్రజాసంక్షమం, పారిశుధ్య నిర్వహణే ముఖ్యమని తేల్చిచెప్పారు. మున్సిపాలిటీ పరిధిలోని 38 వార్డుల్లోని ప్రజల బాగోగులే తమకు ముఖ్యమన్నారు.

**గతపాలకుల్ని ఊళ్లలోకి అడుగుపెట్టనివ్వకూడదు.**

గత పాలకులు కేవలం స్వప్రయోజనాలకోసమే పసుమర్రు, మానుకొండవారిపాలెం, గణపవరం గ్రామాల్ని మున్సిపాలిటీలో విలీనం చేశారన్న ప్రత్తిపాటి, వారి నిర్వాకంతో మూడు గ్రామాలు అభివృద్ధికి దూరమయ్యాయన్నారు. కూటమిప్రభుత్వంలో ఆ గ్రామాల అభివృద్ధిపై దృష్టిపెట్టి, తాగునీరు, రోడ్లు, డ్రైనేజ్ సమస్యల్ని పరిష్కరించామన్నారు. ప్రజలు అప్పటికి, ఇప్పటికీ వ్యత్యాసం గమనించి, ఆత్మసాక్ష ప్రకారం ఆలోచించాలన్నారు. గత పాలకులు చేసిన అవినీతి, మోసాల్ని ప్రజలు మరువకూడదని, వారిని అసలు ఊళ్లలోకే అడుగుపెట్టనివ్వకూడదని ప్రత్తిపాటి సూచించారు. సమీక్ష సమావేశంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని,మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా,

**జనసేన ఇంచార్జి తోట రాజారమేష్**

,టీడీపీ పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు, మెప్మా పిడి, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు, డిఇ అబ్దుల్ రహీమ్, మున్సిపల్ కౌన్సిలర్లు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి సంబరాల నడుమ జూదపు జాడలు..!

# దేవీపట్నంలో కోడిపందాలుఉగుండాటలపై నీడ





**రంపచోడవరం, జనవరి 06 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా పరిధిలోని సంక్రాంతి పండుగ అంటే తెలుగు ఇంటింటా ఉల్లాసం. ఇంటి ముందు రంగురంగుల ముగ్గులు, గొబ్బెమ్మల సందడి, గంగిరెద్దుల నాట్యాలు, పిండి వంటల ఘుమఘుమలు, బావఉమరదళ్ల సరదాలు, హరిదాసుల కీర్తనలౌ ఇవే మన సంప్రదాయ పండుగ రూపాలు. కానీ ఈ ఆనందానికి నల్లని మచ్చలా దేవీపట్నం మండలంలో కోడిపందాలు, గుండాటలు, పేకాటలు మళ్లీ తలెత్తుతున్నాయనే ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. పోలవరం పరిధిలోని గ్రామాల్లో సంక్రాంతి మూడు రోజులను ఆసరాగా చేసుకుని కోడిపందాల ఏర్పాట్లకు భారీగా ముడుపుల బేరసారాలు సాగుతున్నట్లు సమాచారం. కోడిపందాలు జరిగే ప్రాంతాల్లో గుండాట, పేకాట, లోపలఉబయట వంటి అక్రమ ఆటలతో పాటు మద్యం అమ్మకాలు విపరీతంగా జరిగే ప్రమాదం ఉందన్న ఆందోళన స్థానికుల్లో వ్యక్తమవుతోంది. లక్షల రూపాయల సొమ్ములు చేతులు మారడం ఖాయమని, యువత పండుగ పేరుతో దారి తప్పే పరిస్థితులు తలెత్తవచ్చని పెద్దలు హెచ్చరిస్తున్నారు. గత సంవత్సరాల్లో కోడిపందాలకు కేటాయించిన బరులే ఈసారి కొనసాగుతాయా? లేక కొత్త ప్రాంతాలు తెరపైకి వస్తాయా? అన్న సందేహాలు నెలకొన్నాయి. పైగా కూటమి ప్రభుత్వంలో కొత్త నేతలు, కొత్త వ్యక్తులు రంగప్రవేశం చేయడంతో స్థానికంగా ఆధిపత్య పోటీలు, విభేదాలు చెలరేగే అవకాశం ఉందన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే కొంతమంది కూటమి నేతల మధ్య వివాదాలు మొదలయ్యాయన్న చర్చ గ్రామగ్రామాన వినిపిస్తోంది. పండుగ పేరుతో అక్రమాలకు ఊతమివ్వడం వల్ల కుటుంబాలు విచ్ఛిన్నమయ్యే ప్రమాదం ఉందని సామాజిక వర్గాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. మద్యంఉజూదాల కలయికతో శాంతిభద్రతలకు భంగం కలిగితే, పండుగ ఆనందం క్షణాల్లో విషాదంగా మారే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో అధికారులు సమర్థిస్తారా? కఠినంగా అడ్డుకుంటారా? అన్నది వేచి చూడాల్సిన అంశమే. అయితే ప్రజల ఆకాంక్ష మాత్రం స్పష్టంసంక్రాంతి పండుగ సంస్కృతి, సంప్రదాయాల పండుగగానే ఉండాలిబీ జూదపు జాడలు, అక్రమ ఆటలు గ్రామాల భవిష్యత్తును మింగివేయకూడదు. ముందస్తు చర్యలతో శాంతియుతంగా పండుగ జరగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, యువత కూడా స్వయంక్రమ నియంత్రణ పాటించాలని గ్రామ పెద్దలు పిలుపునిస్తున్నారు.

## జూపాడు బంగ్లాలో రాయలసీమ ఎత్తిపోతల పథకం పరిశీలించిన వైసీపీ నేతలు..



**నందికొట్కూరు జనవరి 06 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా జూపాడు బంగ్లా మండలంలో రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని వైసీపీ నాయకులు పరిశీలించారు. నంద్యాల జిల్లా వైసీపీ అధ్యక్షుడు కాటసాని రామిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ పర్యటనలో మాజీ మంత్రి రామసుబ్బారెడ్డి, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైసీపీ నేతలు మాట్లాడుతూ రాయలసీమ ఎత్తిపోతల పథకం ద్వారా సీమ జిల్లాలకు అలాగే తమిళనాడుకు తాగు, సాగు నీరు అందుతుందని తెలిపారు. జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి హయాంలో ప్రారంభమైన ఈ ప్రాజెక్టు పనులు 2024 వరకు నిరంతరంగా సాగాయని, ప్రస్తుతం అధికారంలో ఉన్న టీడీపీఉకూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత వివిధ అడ్డంకులు సృష్టిస్తూ పనులను నిలిపివేసిందని ఆరోపించారు. రాయలసీమకు అన్యాయం చేయడమే చంద్రబాబు లక్ష్యమని విమర్శించిన వారు, ప్రాజెక్టు పనులను అడ్డుకుంటూ ట్రిబ్యునల్‌లో కేసు వేసిన బాధ్యత టీడీపీ ప్రభుత్వానిదేనన్నారు. ఇప్పటికే సుమారు 80 శాతం పనులు పూర్తయ్యాయని, మిగిలిన 20 శాతం పనులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అలాగే తెలంగాణ నేతల వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఎందుకు స్పందించలేదని ప్రశ్నించిన వైసీపీ నేతలు, రాయలసీమ ఎత్తిపోతల ప్రాజెక్టు ఒక ప్రాంతానికే పరిమితం కాదని, కోట్లాది ప్రజల జీవనాధారమని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టును పూర్తి చేయకపోతే రాజకీయంగా తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. 2029లో వైసీపీ తిరిగి అధికారంలోకి వచ్చి జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని పూర్తిగా అమలు చేస్తామని ప్రకటించారు.

## తాళ్లూరులో రైతులకు రాజముద్ర తో కూడిన పాస్ పుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

రైతు సంక్షమ ప్రభుత్వం కూటమి ప్రభుత్వం లక్ష్యం.... ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ





**కాకినాడ జిల్లా గండేపల్లి జనవరి 06 (అఖండ భూమి న్యూస్):** రైతుల సంక్షమమే కూటమి ప్రభు త్వ లక్ష్యమని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. మంగళవారం గండేపల్లి మండలం తాళ్లూరు గ్రామంలో రైతులకు రాజముద్రతో కూడిన మాభూమి, మాహక్కు నూతన పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. సర్పంచ్ శిలామంతుల వీరబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను సరి చేసి నూతనంగా పాసు పుస్తకాలను అందజేస్తున్నామన్నారు. రైతుల కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. గత ప్రభుత్వంలో జగన్ తన బొమ్మలను తన పథకాలను పాస్ పుస్తకాలపై వేసి ప్రజలను మభ్య పెట్టాలని చూసారని కానీ చంద్రబాబు పాస్ పుస్తకాలపై రైతుల కు అవసరమైన అన్ని అంశాలను పాస్ పుస్తకాల్లో ముద్రించి రైతులకు మేలు చేశారని తాళ్లూరులో పలువురి రైతుల భూములు పాస్ పుస్తకాల్లోకి తమ భూములు పూర్తిగా నమోదు అవ్వకపోవడంతో ఎమ్మెల్యేకు తెలియపరిచారు. వెంటనే ఎమ్మెల్యే అధికారులను ప్రశ్నించి ఈ గ్రామంలో ఇంకా రీ సర్వే అవ్వలేదని కాబట్టి రైతుల భూములు పూర్తిగా నమోదైన పాస్ పుస్తకాలు పంపిణీ చేసి తప్పులు ఉన్న పాస్ పుస్తకాలకు మళ్లీ రీ సర్వే చేసి రైతులకు అందజేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహన రావు, కుంచే రాజా, అడబాల భాస్కర రావు, సర్పంచ్ ఎస్ వీరబాబు, సొసైటీ చైర్మన్ లు కంటిపూడి సత్యనారాయణ, దిడ్డి చిన్న శ్రీను, యర్రంశెట్టి బాబ్జి, దాపర్తి సీతారామయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుంకవిల్లి రాజు, ఆత్మ కమిటీ డైరెక్టర్ ఇజ్జినరాంబాబు, అడబాల ఆంజనేయులు, పాలచర్ల సత్యనారాయణ, పి. వెంకటేశ్వరరావు, కోంద్రు అప్పలరాజు, మద్దిపాటి రాంబాబు, ముంద్రు వాసు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# రెవిన్యూ పరంగా వైసీపీ పాలనలో జరిగిన తప్పులను సరిచేస్తున్న కూటమి ప్రభుత్వం... జ్యోతుల నవీన్

రైతుల పాసు పుస్తకాలపై తన బొమ్మలు వేసుకుని వారి హక్కులను కాలరాసిన వ్యక్తి జగన్... జ్యోతుల నవీన్



**కాకినాడ జిల్లా జగ్గంపేట జనవరి 06 (అఖండ భూమి న్యూస్):** రెవిన్యూ పరంగా రైతాంగం ఎదుర్కొన్న సమస్యలను పరిష్కరించడానికి, వైసిపి పాలనలో జరిగిన అవకతవకలను సరిచేయడానికి కూటమి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ అన్నారు. వెంగయమ్మపురం, గ్రామంలో రెవెన్యూ భూముల రీ సర్వే కార్యక్రమాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ వైసిపి పాలనలో చేసిన తప్పులతో రెవెన్యూ పరమైన లక్షలాది సమస్యలు వెలుగులోకి రావడం జరిగిందన్నారు. ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తోందన్నారు. వైసీపీ పాలన వల్ల ప్రధానంగా రెవెన్యూ సమస్యలు అయితే చాలా సంక్లిష్టంగా మారాయన్నారు. సామాన్య ప్రజల రెవెన్యూ రికార్డులు అన్నీ తారు మారు అయిపోయి నేటికీ అనేక రకాల ఇబ్బందులు వెలుగులోకి వస్తున్నాయన్నారు. గత ప్రభుత్వం పాస్ బుక్ ల పంపిణీ పేరుతో, సర్వేల పేరుతో అనేక అవకతవకలు చేసిందన్నారు. ప్రజలకు తాత ముత్తాతల నుంచి వస్తున్న ఆస్తులపై హక్కును కాలదన్నేలా, రాజముద్రతో ఇవ్వవలసిన పట్టాదారు పాస్ పుస్తకాలను, ప్రజల కష్టార్జితాన్ని తన సొంత ఫోటోలతో, తన పార్టీ రంగులద్ది తప్పుల తడకలతో జగన్ ఏదో తన సొంత ఆస్తులు ఇచ్చినట్లు ప్రజలకు ఇచ్చారని విమర్శించారు. వాటిలో కూడా అనేక తప్పులు దొర్లాయని అన్నారు. లక్షలాది సమస్యలతో నిండిన వాటిని సరిచేయడానికి కూటమి ప్రభుత్వం సతమతం అవుతుందని, రెవెన్యూ మంత్రి అనగాని గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ ను ఏర్పాటు చేసి ఈ సమస్యలను పరిష్కరించి అందించడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. భూమిపై రైతులకు హక్కులు కాలరాసేలాగ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకువచ్చిన విషయం గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జీని మణిబాబు, పైడిపాల సూరిబాబు, దేవరపల్లి మూర్తి, రాయి సాయి, వల్లపు అన్నవరం, అప్పన వీరబాబు, వెలిశెట్టి బుజ్జి, ఎమ్మార్వో రమేష్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# తామరపల్లి గ్రామసభలో ప్రభుత్వ పథకాలపై అవగాహన





**రంపచోడవరం, జనవరి 06 (అఖండ భూమి న్యూస్):** రంపచోడవరం మండలం పరిధిలో తామరపల్లి గ్రామ సచివాలయంలో మంగళవారం గ్రామసభను నిర్వహించారు. ఈ సమావేశానికి గ్రామ సర్పంచ్ మిర్తివాడ ఆనంద్ రెడ్డి అధ్యక్షత వహించారు. గ్రామాభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, పారిశుధ్యం వంటి అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. ఈ గ్రామసభకు జి.ఎస్.డబ్ల్యూ డిప్యూటీ ఎంపీడీఓ గారిబాబు, ముసురుమిల్లి ఎంపీటీసీ సభ్యులు వంశి కుంజం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి కేంద్ర ప్రభుత్వం "వికసిత్ భారత్ ఉ జీ రామ్ జీ" అనే కొత్త పేరును రూపొందించినట్లు తెలిపారు. ఈ పథకంలో ఇప్పటివరకు అమలులో ఉన్న 100 రోజుల పని దినాలను 125 రోజులుగా పెంచినట్లు చెప్పారు. ఈ మార్పులు ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వస్తాయని వెల్లడించారు. ఉపాధి హామీ పథకంలో చేసిన పనులకు సంబంధించి ఏడు రోజుల్లోపు వేతనాలు చెల్లించకపోతే, ఆలస్యానికి అనుగుణంగా అదనపు శాతం మొత్తం లబ్ధిదారుల ఖాతాల్లో జమ అవుతుందని వివరించారు. అలాగే, పంచాయతీ పరిధిలో 100 శాతం పని దినాలు పూర్తయితే పంచాయతీకి 40 శాతం ప్రోత్సాహకంగా వర్తిస్తుందని తెలిపారు. అలాగే గ్రామంలో స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమంలో భాగంగా పంచాయతీ నిధులతో చెత్త తొలగింపు, పరిసరాల శుభ్రత చర్యలు చేపట్టినట్లు తెలిపారు. గ్రామ ప్రజలు తమ ఇంటి పన్నులను సకాలంలో చెల్లించాలని, పంచాయతీ పరిధిలో ఏవైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ గ్రామసభలో ఇన్‌చార్జి పంచాయతీ కార్యదర్శి ఫాండు, వార్డు సభ్యులు చిట్టీ దొర, లక్ష్మి, పీసా ఉపాధ్యక్షులు, పీసా కార్యదర్శులు, మాజీ సర్పంచ్ బాపిరాజు, మాజీ ఎంపీటీసీ సభ్యులు తురసం వీర్యమ్మ, మాజీ రైతు భరోసా కేంద్ర చైర్మన్ అబ్బులు, అంగన్వాడీ టీచర్లు, వెలుగు వీవోఏలు తదితరులు పాల్గొన్నారు. గ్రామాభివృద్ధి కోసం ప్రజల భాగస్వామ్యం అవసరమని, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు గ్రామస్తులకు పిలుపునిచ్చారు.

# సమాజంలో మార్పు మనతోనే మొదలవ్వాలి - హిందూ సమ్మేళనం




**కాట్రేనికోన జనవరి 06 (అఖండ భూమి న్యూస్):** డా,,బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన ఉప మండలంలో గెద్దనపల్లి గ్రామంలో కాషాయ శోభతో హిందూ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఆర్ ఎస్ ఎస్ వంద సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా హిందూ సమాజమే స్వయంగా నిర్వహించుకున్న ఈ హిందూ సమ్మేళనంలో కాకర్లపూడి ప్రతాప్ అధ్యక్షత వహించగా విశిష్ట అతిథిగా విచ్చేసిన శృంగవృక్షం దత్త పీఠాధిపతి శ్రీ సాయి దత్త నాగానంద సరస్వతీ స్వామిజీ మాట్లాడుతూ నేటి సమాజం భక్తితోపాటుగా ధర్మ ఆచరణ ధర్మ రక్షణ మీద కూడా దృష్టి సారించాలని హితవు పలికారు. ప్రధాన వక్తగా బి లక్ష్మ నారాయణ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో సమాజంలో అత్యవసరమైన సామాజిక సమరసత, పర్యావరణ పరిరక్షణ, హిందూ కుటుంబ వ్యవస్థ, స్వదేశీ, పౌర విధులు వంటి ఐదు విషయాల్లో పరివర్తన కోసం సమాజమంతా కృషి చెయ్యాలని, సంస్కృతి సంప్రదాయాలు భావితరాలకు అలవాటు చేయాలని. సామాజిక సమరసత హిందూ ధర్మంలో చాలా ముఖ్యమైన అంశం కావున మనం కుల ప్రాంత ఆర్థిక తారతమ్యాలు విడిచి భారత మాతను విశ్వ గురువుగా నిలుపుకుందాం అని పిలుపునిచ్చారు. చి,,గొలకోటి సంస్కృతి నృత్య ప్రదర్శన చూపరులను ఆకట్టుకుంటుంది. కార్యక్రమ అనంతరం స్థానిక కులవృత్తులు వారికి స్వామీజీ చేతుల మీదుగా ఆత్మీయ సత్కారం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా దంతులూరి సీతారామకృష్ణంరాజు గ్రంధి నానాజీ ఆకొండి మహేష్ కొప్పిశెట్టి మల్లికార్జున రావు పెన్మెత్స గోపాల కృష్ణం రాజు గొలకోటి వెంకట రెడ్డి ఇందుకూరి సూరిబాబు గుత్తుల కుమార్ వెంకటరమణ మల్లాడి రాధాకృష్ణ చెరుకు రామకృష్ణ టివి చిన్నబ్బాయి సినీనటులు పుష్పా సురేష్ ఏలూరి రాంబాబు సలాది శ్రీనివాస రావు నంద్యాల నరసింహ స్వామి మట్టా సూరిబాబు మట్టా శివకుమార్ పోత్తూరి సత్తిబాబురాజు సంసాని నాగరాజు సత్యవాడ సతీష్ కోలా మీరయ్య పాలెపు రామకృష్ణ సమరసత సేవా ఫౌండేషన్ ముమ్మిడివరం ఖండ ధర్మ ప్రచారక్ బొంతు కనకారావు మరియు అధిక సంఖ్యలో హిందూ బంధువులు పాల్గొన్నారు.

# పోలీస్,కార్యదర్శులు సమన్వయంతోనే గంజాయి, సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించాలి

సి ఐ శ్రీనివాసరావు, ఎంపీపీ రమేష్ బాబు.



**కొయ్యూరు, అల్లూరి జిల్లా జనవరి 06 (అఖండ భూమి న్యూస్):** కాలంతో పాటు సమాజంలో మార్పులు, రోజు రోజుకి పెరుగిపోతున్న నేరచరిత్ర పై గ్రామాల్లో సచివాలయ కార్యదర్శులు, పోలీస్ శాఖ అధికార్లు సమన్వయంతో కలిసి ప్రజలు,యువతకు నేరాల పట్ల కలిగే అనర్థాలు, నష్టాలపై పూర్తి అవగాహన కల్పించాలని, ఎంపీపీ బడుగు రమేష్ బాబు, సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు లు అన్నారు. కొయ్యూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రమేష్ బాబు,ఎంపీడీవో ప్రసాద్, సి ఐ శ్రీనివాసరావు, ఎస్ ఐ కిషోర్ వర్మ ఆధ్వర్యంలో పంచాయితీ, సచివాలయ కార్యదర్శులతో మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీపీ రమేష్ బాబు మాట్లాడుతూ ప్రస్తుతం స్పీడ్ యుగం నుండి అనేక సైబర్ నేరగాళ్లు వాట్సాప్ నేరాల ద్వారా ప్రజలను, యూత్ ను తప్పుడు దోవ పాటిస్తూ మోసపూరితమైన చర్యలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. తద్వారా యువత వక్ర మార్గంలో నడుస్తూ గంజాయి వంటి మారక ద్రవ్యాల జోలికి వెళ్లి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని వీటిపై తల్లిదండ్రులు, యువతకు కార్యదర్శులు, పోలీసులు సమన్వయంతో అవగాహన కల్పించి మంచి మార్గంలో నడవాలని తెలపాలన్నారు.అలాగే ఏజెన్సీలో ప్రధానంగా యువత గంజాయి వంటి అక్రమ రవాణా కు, పంట పండించేందుకు ఆసక్తి తో వెళుతున్న దృష్ట్యా వారిని అలాంటి వాటి జోలికి పోవద్దనీ కార్యదర్శులు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. సి ఐ శ్రీనివాసరావు అన్నారు .మాట్లాడుతూ చట్ట వ్యతిరేకమైన గంజాయి వంటి నేర చరిత కు యువత వెళ్లకుండా ముఖ్యంగా గ్రామాల్లో ప్రజలతో కార్యదర్శులు మమేకంతో కలిసి ఉంటున్న నేపథ్యంలో ఇటు పోలీస్, అటు కార్యదర్శులు సమన్వయంతో ప్రత్యేక సమావేశ కార్యక్రమాల ద్వారా గ్రామాల్లో అవగాహన కల్పించాలని కోరారు. అలాగే బాల్య వివాహాలు నేరమని తెలుపుతూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, రోడ్డు ప్రమాదాల పట్ల జాగ్రత్త పాటించాలని తెలియజేయాలన్నారు. రానున్న సంక్రాంతి సందర్భంగా గ్రామాల్లో పండగలకు ఎటువంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, ఇల్లీగల్ ఎక్టివిట్స్ జరగకుండా పోలీసులు,కార్యదర్శులు చూడాలని ప్రజలకు వీటిపై అవగాహన కల్పించాలని ఈ సమావేశంలో సి ఐ కోరారు. ఎంపీడీవో అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక సమన్వయ సమావేశంలో కొయ్యూరు ఎస్ ఐ కిషోర్ వర్మ, పరిపాలన అధికారి బాల మురళీకృష్ణ, అన్నీ పంచాయితీ ల సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ బాధితుడికి వైద్య ఖర్చులకు రూ. 10వేలు ఆర్థిక సాయం చేసిన డాక్టర్ చల్లా



**ఆలమూరు, జనవరి 6(అఖండ భూమి న్యూస్):** తల్లిదండ్రులు లేని కర్రి దుర్గాప్రసాద్(30) తన పెద్దమ్మ పెద్దనాన్న కాసాని అన్నవరం ఇంట్లో నివాసం ఉంటూ ఏలూరు జిల్లా నూజివీడులో వంటిపల్లి విశ్వనాథం పేపర్ మిల్లులో పనిచేస్తున్నాడు. వేరే పనిమీద బయటికి వెళ్ళిన నేపథ్యంలో మోటర్ సైకిల్ యాక్సిడెంట్లో వెన్నుపూసకి, కాలికి తీవ్ర గాయాలు అవ్వడంతో పేపర్ మిల్లు వారు ప్రాథమిక చికిత్స చేయించి 50 వేల రూపాయలు వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం చేయడం జరిగినది. దుర్గాప్రసాద్ ఇంటి వద్దనే మంచానికి పరిమితం యున్నాడు. విషయం తెలుసుకున్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు,ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు వైద్య ఖర్చుల నిమిత్తం దుర్గాప్రసాద్ కి పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేసినారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణదేవరాయ కాపు సంఘం నాయకులు మాట్లాడుతూ ఆపదలో ఉన్న బాధితుడికి ఆర్థిక సాయం చేసిన డాక్టర్ చల్లాను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐక్య కాపునాడు ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ సలాది రామకృష్ణ, ఆలమూరు శ్రీకృష్ణదేవరాయ కాపు సంఘం అధ్యక్షులు చల్లా నానాజీ, సెక్రటరీ ఎలుగుబంటి సాయిబాబా, వైస్ ప్రెసిడెంట్ శ్రీపతి సూర్యనారాయణ, చల్లా లక్ష్మభూషణం, గంటా వీర్రాజు, ఆలమూరు మండల కాపు సంఘం అధ్యక్షుడు గొర్రిపూడి పెద్దకాపు, మానేపల్లి శ్రీను, ఎలుగుబంటి బూరయ్య, కొపినేడి శ్రీను, చిన్నం రవి, శ్రీపతి వీర్రాజు, డిపి రావు, గంధం చంద్రం, రాహుల్, తాకాసి సత్తిబాబు, చల్లా వెంకటేశ్వరరావు, తిరణం ఉమ, వెంపల సత్తిబాబు, చల్లా సూరిబాబు, చల్లా సత్తిబాబు మరియు కాపు సోదరులు అందరూ పాల్గొని డాక్టర్ చల్లాని అభినందించారు.

## రైతులకు అండగా చింతలూరు నీటి సంఘం అధ్యక్షులు గారపాటి శ్రీనివాస్.




**ఆలమూరు, జనవరి 6(అఖండ భూమి న్యూస్):** పంట కాలువల శుభ్రతలో రైతులతో కలిసి నేనున్నానంటూ జనసేన పార్టీ నాయకులు బండారు శ్రీనివాస్ నాయకత్వంలో ముందుకు సాగుతున్న చింతలూరు నీటి సంఘం అధ్యక్షులు గారపాటి శ్రీనివాస్. ఈ సందర్భంగా రైతులతో కలిసి శ్రీనివాస్ ఆలమూరు నెంబర్ వన్ కాలువ చుట్టుప్రక్కల గ్రామాల్లోకి సాగునీరు వెళ్లేవిధంగా కాలువను రైతులతో కలిసి పూడికలు తొలగించినారు. అంతేకాకుండా గత ప్రభుత్వం రైతులకు ఈ విధంగా పంటకాలువలు శుభ్రం చేయలేదని అందుకే ఎన్నడూ లేని విధంగా పంటకాలువలను కూటమి ప్రభుత్వం శుభ్రపరుస్తున్నాదని గారపాటిని తెలిపారు. నీటి సంఘం అధ్యక్షులు చేస్తున్న మంచి పనులను రైతులు గమనించి హర్షం వ్యక్తం చేశారు. రైతన్నలకు నీటి కొరత లేకుండా చూస్తానని కూటమి ప్రభుత్వం నాపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయనని గారపాటి శ్రీనివాస్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలువ చుట్టుప్రక్కల రైతులు పాల్గొన్నారు.

## జగ్గంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నాలుగు వాటర్ కూలింగ్ మిషన్లు ఏర్పాటు చేసిన ఎస్వీఎస్ అప్పలరాజు

ఎస్వీఎస్ సుధీర్ బాబు జ్ఞాపకార్థంగా ఏర్పాటు చేసిన నాలుగు వాటర్ కూలింగ్ మిషన్లను ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ





**కాకినాడ జిల్లా జగ్గంపేట జనవరి 06 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర టిడిపి కార్యదర్శి, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథలయ సంస్థ మాజీ చైర్మన్ ఎస్వీఎస్ అప్పలరాజు తన కుమారుడు ఎస్వీఎస్ సుధీర్ బాబు జ్ఞాపకార్థంగా జగ్గంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో 4 వాటర్ కూలింగ్ మిషన్లు ఏర్పాటు చేశారు. వీటిని మంగళవారం జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈసందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ ఎస్వీఎస్ తనయుడు సుధీర్ బాబు దూరమై 8 సంవత్సరాల అవుతున్న ఆయన పేరిట ఏదో సేవా కార్యక్రమం నిర్వహిస్తున్న అప్పలరాజు ప్రతి సంవత్సరం జయంతి సందర్భంగా సుబ్రహ్మణ్య షష్టి లో పులిహోర దద్దోజనం మజ్జిగ పంపిణీ చేయడం అదేవిధంగా క్రికెట్, వాలీబాల్ టోర్నమెంట్లు నిర్వహించడం ఇలా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ పాండ్రంగి రాంబాబు, వేములకొండ జోగారావు, ఆత్మ కమిటీ డైరెక్టర్ వైభోగుల కొండబాబు యాదవ్, సాంబత్తుల చంద్రశేఖర్, కోడూరి రమేష్, బండారు నాని, కోండ్రోతు రమణ, సాంబత్తుల రాజేష్,డాక్టర్ ప్రణీత్ , డాక్టర్ నీలిమ, డాక్టర్ వర్మ , డాక్టర్ వినుషా , డాక్టర్ లక్ష్మ , డాక్టర్ శ్రావణ సంధ్య, డాక్టర్ మాధురి, తదితరులు పాల్గొన్నారు.

## తాటి మాను పాలెం లో పిఎస్ పీకే ట్రస్ట్ వృద్ధులకు రగ్గులు పంపిణీ

పిఎఫ్ పీకే ట్రస్ట్ అధ్యక్షులు కే ప్రసాద్



**కొయ్యూరు అల్లూరి జిల్లా జనవరి 06 (అఖండ భూమి న్యూస్):** సమాజ సేవలో తమ వంతు బాధ్యతగా వృద్ధులను ఆదుకోవడం ఎంతో ఆనందదాయంగా ఉందని పిఎస్పికే ట్రస్ట్ అధ్యక్షుడు కే ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడుతూ మండలంలో పి 4 లో భాగంగా తాటి మానుపాలు గ్రామాన్ని దత్తత తీసుకొని అక్కడ నివసిస్తున్న పదిమంది నిరుపేద వృద్ధులకు చలి రక్షణ కోసం రగ్గులు తో పాటు పండ్లను ట్రస్ట్ సభ్యుల ద్వారా అందజేయడం జరిగిందని తెలిపారు. తమ ట్రస్టు ద్వారా ఇప్పటికే నిరుపేదలకు అనేక ట్రస్టు ద్వారా సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఉపాధ్యక్షుడు ఎస్ చంద్ర రావు కోశాధికారి ఎస్ లవ రాజు సభ్యులు వీర్రాజు గ్రామ కమిటీ సభ్యులు పాంగించిన సన్యాసిరావు కే దార మల్లేశు కే వెంకటరమణ గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## జగ్గిరెడ్డిని ఎదుర్కోలేక నీచ రాజకీయాలు,వైసిపి మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాస్.




**ఆలమూరు, జనవరి 6(అఖండ భూమి న్యూస్):** వైయస్సార్ సిపి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డిని రాజకీయంగా ఎదుర్కోలేక చరిత్ర పుటల్లో నిలిచిన శ్రీకృష్ణ దేవరాయుల విగ్రహం ఏర్పాటుపై ప్రభుత్వం నీచ రాజకీయాలు చేస్తుందని వైసిపి ఆలమూరు మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాస్ అన్నారు.ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామంలో మండల వైఎస్సార్ సీపీ కాపు నేతల సమావేశం జరిగింది.కార్యక్రమానికి తమ్మన అధ్యక్షత వహించగా,జిల్లా కాపు సంఘం అధ్యక్షుడు డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు, ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, జెడ్పీటీసీ తోరాటి సీతామహాలక్ష్మ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తమ్మన మాట్లాడుతూ జగ్గిరెడ్డికి జాతీయ నాయకులు, చరిత్రలో సుస్థిర స్థానం సంపాదించుకున్న మహనీయులపై అపారమైన గౌరవం ఉందన్నారు.చెముడులంకలో స్థానిక బస్టాండ్ సెంటర్ లో ఉన్న కాపు కళ్యాణ మండపానికి మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి సూచనల మేరకే శ్రీకృష్ణదేవరాయులు కళ్యాణ మండపం అని పేరు పెట్టామన్నారు. కాపు జాతికి వన్నె తెచ్చిన కాపు ఉద్యమనేత మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం కుటుంబానికి జరిగిన ఘోర అమానుష సంఘటన సమయంలో కూటమి కాపు నేతలు ఎక్కడ ఉన్నారని ఆయన ప్రశ్నించారు. కేవలం రాజకీయ లబ్ధి కోసమే కూటమి నేతలు ఇలాంటి చౌకబారు రాజకీయాలు చేస్తున్నారని తమ్మన విమర్శించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు తోరాటి రాంబాబు,దియ్యన పెదకాపు, మోటుపల్లి వెంకన్న, దొండపాటి శ్రీను,మోటూరి సురేష్, తమ్మన హరి,అడబాల శ్రీనివాస్, తోరాటి గోవిందు, ఉండమట్ల బూరయ్య,జాంపోలు మాణిక్యం,మురకుండ బులిరాజు,వాసన రాజు,తోరాటి ర్యాలి సత్తిబాబు,ఆకుల నాగన్న,తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీ రైతులకు 20 హెక్టార్లకు 50 శాతం రాయితీపై పురుగుమందులు పంపిణీ



**యర్రగొండపాలెం జనవరి 06 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని వెంకటాద్రిపాలెం గ్రామంలో జాతీయ ఆహార భద్రత మరియు పోషణ మిషన్ క్లస్టర్ డెమోన్స్ట్రేషన్ పథకం కింద సహాయ వ్యవసాయ సంచాలకులు యర్రగొండపాలెం వారి ఆధ్వర్యంలో ఖరీఫ్ లో సాగుచేసిన కంది పంట సాగు చేసిన 25 మంది ఎస్టీ రైతులకు 20 హెక్టార్లకు 50 శాతం రాయితీపై పురుగుమందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు వెంకటరమణ మాట్లాడుతూ, ప్రభుత్వం వారు పప్పు దినుసులు పంటను ప్రోత్సహించే దిశలో మరియు ఎస్టీ రైతులకు రాయితీపై వివిధ రకాలైనటువంటి పురుగుమందులను అందజేస్తున్నారు. వీటిలో భాగంగా నో వాల్యూరాన్ ,ఇమామెక్టన్ బెంజో ఎట్, ఫార్ములా 4, కోర్రజెన్, క్లోరోపైరీఫాస్ వంటి ఐదు రకాల పురుగుమందులను 50 శాతం రాయితీపై కంది పంటకు పిచికారి చేయడానికి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే నీరజ, గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

## నర్సీపట్నం అన్న క్యాంటీన్ కు నూతన కమిటీ ఏర్పాటు

చైర్మన్ గా చింతకాయల రాజేష్ నియామకం





**అనకాపల్లి జిల్లా నర్సీపట్నం జనవరి 06 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నర్సీపట్నం మున్సిపాలిటీలో గల అన్న క్యాంటీన్ నూతన చైర్మన్గా చింతకాయలు రాజేష్ బాబుని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అనంతరం ఆయన బాధ్యత స్వీకరించారు నేటి భోజనం ఖర్చు మొత్తాన్ని స్వయంగా విరాళంగా అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు ఆకలి తీర్చడమే కూటమి లక్ష్యమని ఆహార నాణ్యత పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు ఆయన వెల్లడించారు నర్సీపట్నం అన్న క్యాంటీన్ పరిశుభ్రంగా ఉంచాలని ప్రతి ఒక్కరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు

అఖండ భూమి

బుధవారం 07-01-2026

## సీఎం.ఆర్.ఎఫ్ చెక్కులు అందజేసిన మాజీమంత్రి పత్తిపాటి






**చిలకలూరిపేట జనవరి 06 (అఖండ భూమి న్యూస్):** ప్రభుత్వం నుంచి అనారోగ్య బాధితులకు మంజూరైన సీఎం.ఆర్.ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మంగళవారం లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో కూటమి నాయకులతో కలిసి 45 మందికి రూ.36.49 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను స్వయంగా అందించారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, పట్టణ అధ్యక్షలు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మండల అధ్యక్షలు కామినేని సాయిబాబు, జిల్లా రైతు అధ్యక్షలు మద్దూరి వీరారెడ్డి, టీడీపీ నాయకులు మురకొండ మల్లిబాబు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, మున్సిపల్ కౌన్సిలర్లు టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## రైతుకు భూమిపై హక్కు గ్రామానికి రోడ్డు భరోసా





**గోకవరం, జనవరి 06 (అఖండ భూమి న్యూస్):** గోకవరం మండలం రంప యర్రంపాలెం గ్రామంలో "మీ భూమి ఉ మీ హక్కు" అనే ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక కార్యక్రమాన్ని ప్రజల మధ్యకు తీసుకువెళ్లిన జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండల సభ్యులు జ్యోతుల నెహ్రూ మరోసారి రైతుల హృదయాలను గెలుచుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వ రాజముద్రతో ముద్రించిన పట్టాదారుల పాస్ పుస్తకాలను రైతులకు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ స్వయంగా అందజేశారు. భూమిపై స్పష్టమైన హక్కు లభించడంతో రైతుల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న న్యాయం నేడు సాధ్యమైందని రైతులు భావోద్వేగంగా స్పందించారు. అదేవిధంగా, గత ఎన్నో సంవత్సరాలుగా శిథిలావస్థలో ఉండి గ్రామ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగించిన గోకవరం ఉ రంప యర్రంపాలెం రహదారికి నూతన రూపు కల్పించారు. సుమారు మూడు కిలోమీటర్ల పొడవున బీటీ రోడ్డును రూ. కోటి 50 లక్షల వ్యయంతో నిర్మించి, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. ఈ రహదారి ప్రారంభంతో గ్రామ ప్రజల ప్రయాణ కష్టాలు తీరడంతో పాటు, వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు, విద్యార్థులు, ఉద్యోగులు, రోగులకు ఎంతో మేలు జరుగుతుందని గ్రామస్తులు తెలిపారు. అభివృద్ధి, సంక్షమం రెండింటినీ సమపాళ్లలో ప్రజలకు అందిస్తున్న నాయకుడు జ్యోతుల నెహ్రూ అని స్థానికులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు, గ్రామ పెద్దలు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## టీకాల ప్రాముఖ్యతపై ఆశ కార్యకర్తలకు అవగాహన నిర్వహించిన డాక్టర్ ప్రసన్న కుమార్



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జనవరి 06 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మంగళవారం ఏఎన్ఎంలు ఆశ కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి వైద్యాధికారులు డాక్టర్ ప్రసన్న కుమార్ డాక్టర్ నాగభూషణం పాల్గొని వ్యాధి నిరోధక టీకాలు యొక్క ప్రాముఖ్యత టీకాలు షెడ్యూల్ పై అవగాహన కల్పించారు హై రిస్క్ గర్భిణీలు ను ముందుగా గుర్తించి అన్ని ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు జరిగేలా చూడాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపీ హెచ్ ఓ క కొరుప్రోలు రమణ పోలిపర్తి బైరాగి ప్రసాదు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆశ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు

## వైఎస్ఆర్సిపి పార్టీ సాక్ష దినపత్రికలో108 వాహనాలపై వస్తున్న దుష్ప్రచారాన్ని ఆపండి

నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షరాలు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు. చరిత రెడ్డి మరియు ఏపీ ఈడబ్ల్యుఐడీసీ రాష్ట్ర డైరెక్టర్ గంజాయి నాగముని....



**నందికొట్కూరు జనవరి 06 (అఖండ భూమి న్యూస్):** వైఎస్సార్సీపి పార్టీ వారి సాక్ష దినపత్రిక 108 వాహనాలపై చేస్తున్న దుష్ప్రచారాన్ని ఖండిస్తూ కర్నూలు సి క్యాంపు నందు గల 108 వాహనాల కార్యాలయం నందు నిరసన వ్యక్తం చేస్తూ గత వైసీపీ హయం లో కాలం చెల్లిన 108 వాహనాలను స్క్రాబ్ కింద నిలిచిపోయిన వాహనాలను వైఎస్సార్సీపి పార్టీ సాక్ష దినపత్రిక వాటిని చూపించి కూటమి ప్రభుత్వం పై బురదజల్లుతున్నారని నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షరాలు, పాణ్యం నియోజకవర్గం ఎమ్మెల్యే గౌరు.చరితరెడ్డి మండి పడ్డారు,వైఎస్సార్సీపి దుష్ప్రచారాన్ని వ్యతిరేకంగా ఖండిస్తూ కూటమి నాయకులతో మరియు 108 సిబ్బంది తో కలిసి ప్లే కార్డులతో ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి నిరసన తెలిపారు. అనంతరం ఏపీ ఈడబ్ల్యుఐడీసీ రాష్ట్ర డైరెక్టర్ గంజాయి. నాగముని మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి పార్టీ వారి సాక్ష దినపత్రికలో చేస్తున్నటువంటి అవాస్తవ దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని దుష్ప్రచారాలు ఆపకపోతే మీకు ప్రజలే బుద్ధి చెప్తారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## వైఎస్ఆర్సిపి పార్టీ సాక్ష దినపత్రికలో108 వాహనాలపై వస్తున్న దుష్ప్రచారాన్ని ఆపండి...

నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షరాలు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు. చరిత రెడ్డి మరియు ఏపీ ఈడబ్ల్యుఐడీసీ రాష్ట్ర డైరెక్టర్ గంజాయి నాగముని....



**నందికొట్కూరు జనవరి 06 (అఖండ భూమి న్యూస్):** వైఎస్సార్సీపి పార్టీ వారి సాక్ష దినపత్రిక 108 వాహనాలపై చేస్తున్న దుష్ప్రచారాన్ని ఖండిస్తూ కర్నూలు సి క్యాంపు నందు గల 108 వాహనాల కార్యాలయం నందు నిరసన వ్యక్తం చేస్తూ గత వైసీపీ హయం లో కాలం చెల్లిన 108 వాహనాలను స్క్రాబ్ కింద నిలిచిపోయిన వాహనాలను వైఎస్సార్సీపి పార్టీ సాక్ష దినపత్రిక వాటిని చూపించి కూటమి ప్రభుత్వం పై బురదజల్లుతున్నారని నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షరాలు, పాణ్యం నియోజకవర్గం ఎమ్మెల్యే గౌరు.చరితరెడ్డి మండి పడ్డారు,వైఎస్సార్సీపి దుష్ప్రచారాన్ని వ్యతిరేకంగా ఖండిస్తూ కూటమి నాయకులతో మరియు 108 సిబ్బంది తో కలిసి ప్లే కార్డులతో ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి నిరసన తెలిపారు. అనంతరం ఏపీ ఈడబ్ల్యుఐడీసీ రాష్ట్ర డైరెక్టర్ గంజాయి. నాగముని మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి పార్టీ వారి సాక్ష దినపత్రికలో చేస్తున్నటువంటి అవాస్తవ దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని దుష్ప్రచారాలు ఆపకపోతే మీకు ప్రజలే బుద్ధి చెప్తారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## మాధవ నగరంలో పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న డిప్యూటీ ఎంపీడీవో



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జనవరి 06 (అఖండ భూమి న్యూస్):** నాతవరం మండలంలో గల మాధవ నగరం గ్రామపంచాయతీలో జరుగుతున్న పారిశుధ్య పనులను డిప్యూటీ ఎంపీడీవో కే మూర్తి బాబు మంగళవారం పరిశీలించారు. తడి, పొడి చెత్తను వేరుచేసి పారిశుధ్య సిబ్బందికి ఇవ్వాలని ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించి తడి చెత్తను వర్మీ కంపోస్ట్ గా తయారు చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ప్రజావ్యతిరేక రాజకీయాలే వైసీపీకి చేటు : ప్రత్తిపాటి

జగన్, వైసీపీనేతల తప్పుడు ప్రచారం..

మతిలేని రాజకీయాలు నచ్చకే ఆ పార్టీ శ్రేణులు కూటమి పార్టీలవైపు చూస్తున్నారు.

ప్రత్తిపాటి సమక్షంలో టీడీపీలో చేరిన 20 వైసీపీ కుటుంబాలు.




**చిలకలూరిపేట జనవరి 06 (అఖండ భూమి న్యూస్):** కూటమి ప్రభుత్వ సుపరిపాలనపై సంతోషంగా ఉన్న ప్రజల ఆలోచనలకు విరుద్ధంగా నీతిమాలిన రాజకీయాలు చేస్తున్నందునే వైసీపీ శ్రేణులు ఆ పార్టీ నాయకత్వంపై అసంతృప్తితో కూటమిపార్టీల వైపు చూస్తున్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. యడ్లపాడు మండలం ఉప్పరపాలెం గ్రామానికి చెందిన పల్లపు పేద వెంకట రాయుడు, పల్లపు కళ్యాణ్ మరియు 20 వైసీపీ కుటుంబాలు మంగళవారం ప్రత్తిపాటి సమక్షంలో టీడీపీలో చేరారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో వైసీపీ కార్యకర్తలకు టీడీపీ కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం ప్రత్తిపాటి మాట్లాడారు.

**సంక్షమపథకాలు నచ్చే టీడీపీలోకి వైసీపీ కుటుంబాలు..**

ప్రజల ఆలోచనలు, అభిప్రాయాలకు విరుద్ధంగా నియంత్రత్వ పోకడలతో జగన్ చేస్తున్న నీతిమాలిన రాజకీయాలు ఆయనకు, వైసీపీకే చేటు చేస్తున్నాయని ప్రత్తిపాటి తెలిపారు. జగన్ ప్రజావ్యతిరేక నిర్ణయాలతో విసిగిపోతున్న ఆ పార్టీ శ్రేణులు, ప్రజలకు మంచిచేస్తున్న కూటమిపార్టీల్లో చేరడానికి ఆసక్తిగా ఎదురు చూస్తున్నారన్నారు. ఉప్పరపాలెం గ్రామంలో గత ప్రభుత్వం ఎలాంటి అభివృద్ధి చేయలేదని, ప్రజల కనీస అవసరాలు కూడా తీర్చలేదని, ఆ పార్టీకి ఓట్లు వేసి తాము ఎంతో నష్టపోయా మని ఈ సందర్భంగా ఉప్పరపాలెం గ్రామస్తులు ప్రత్తిపాటితో మొరపెట్టుకున్నారు. కూటమిప్రభుత్వం పార్టీలకు అతీతంగా ప్రజలందరి సంతోషం, సంక్షమానికి ప్రాధాన్యత ఇవ్వడం నచ్చే ప్రత్తిపాటి సమక్షంలో టీడీపీలో చేరుతున్నామని పల్లపు పేద వెంకట రాయుడు, పల్లపు కళ్యాణ్ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మండల అధ్యక్షలు కామినేని సాయిబాబు, టీడీపీ జిల్లా రైతు అధ్యక్షడు మద్దూరి వీరారెడ్డి , గ్రామ నాయకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డి బి టి వెల్కమ్ ట్రస్ట్ ఇండియా ఆధ్వర్యంలో వర్క్ షాప్ నిర్వహించబడింది ముఖ్యఅతిథి డాక్టర్ నిఖిల్



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జనవరి 06 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండల కేంద్రంలో మంగళవారం సెంటర్ ఫర్ క్రానిక్ డీసీజ్ కంట్రోల్ మరియు డిబిటి వెల్కమ్ ట్రస్ట్ ఇండియా అలయన్స్ వారు ఆధ్వర్యంలో వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ నిఖిల్ మాట్లాడుతూ అధిక రక్తపోటు బిపి తో బాధపడుతున్న వారి వ్యాధిని అదుపులో ఉంచుకోవడానికి డిజైన్ వర్క్ షాప్ ను మాతవరం గ్రామంలో బీపీ వ్యాధిగ్రస్తుల తోను వారికి సహాయ సహకారాలు అందించిన వారితోనూ ఆరోగ్య కార్యకర్తలతోనూ నిర్వహించడం జరిగింది . ఇందులో వ్యాధి బీపీ ఎలా నియంత్రించుకోవాలి ఎటువంటి సవాళ్లు ఎదుర్కొంటున్నారు అని అడిగి తెలుసుకున్నారు వాటిని ఎలా పరిష్కరించుకోవాలి ఎలాంటి ప్రణాళికలు కలిగి ఉండాలి అనే దానిపై ఆయన మాట్లాడారు ఈ కార్యక్రమంలో డాక్టర్ బాలాజీ బీపీ వ్యాధిగ్రస్తులు తదితరులు పాల్గొన్నారు

## పుడిపల్లిలో 60 కుటుంబాలకు భూమి పట్టాలు పేదల కళ్లలో ఆనందం..



**రంపచోడవరం, జనవరి 06 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం దేవీపట్నం మండలం పుడిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని అంగులూరు గ్రామంలో సోమవారం కొత్త భూమి పట్టాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. మన కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అర్హులైన 60 మంది లబ్ధిదారులకు భూమి పట్టాలను అధికారికంగా అందజేశారు. దీర్ఘకాలంగా భూమి కోసం ఎదురుచూస్తున్న పేద కుటుంబాలకు ఈ పట్టాలు జీవనాధారంగా మారనున్నాయని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు మేదే బాపన్న దొర, గ్రామ కమిటీ అధ్యక్షులు కలుమ్ రామకృష్ణ దొర, రెవెన్యూ శాఖకు చెందిన వీఆర్వో హాజరై లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. భూమి పట్టాలు చేతికందడంతో లబ్ధిదారుల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది. తమ కల సాకారమైందని గ్రామ ప్రజలు భావోద్వేగంగా స్పందించారు. ఈ కార్యక్రమం ద్వారా పేదలకు భూమిపై హక్కు కల్పించడమే కాకుండా, వారి భవిష్యత్‌కు భరోసా కల్పించినట్టయ్యిందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మన కూటమి ప్రభుత్వం పేదల సంక్షమానికి కట్టుబడి ఉందని ఈ భూమి పట్టాల పంపిణీ మరోసారి నిరూపించిందని స్థానికులు ప్రశంసించారు.

## మసీదు రోడ్డు దుస్థితిని కాస్త మార్చండి

సీసీ రోడ్డు వేశారు సైడ్ మట్టి పోయడం మరిచారు

సీసీ రోడ్డు కుదించి వెయ్యడం వల్ల వాహనదారుల ఇబ్బందులను కాస్త గ్రహించండి




**బూర్గంపాడు మండలం సారపాక, జనవరి 06 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి జిల్లా బూర్గంపాడు మండలం సారపాక మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నటువంటి మసీదు రోడ్డు గతంలో చినుకు పడితే చిత్తడి చిత్తడిగా అవుతూ బురద మయంతో మారడంతో ఆ రోడ్డు మార్గాన ప్రయాణించే వాహనదారులు, పాదాచార్యులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అట్టి ఇబ్బందులను గ్రహించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారు మసీద్ రోడ్డు కి, సీసీ రోడ్డు మంజూరు చేయించి వాహనదారులకు,పాదాచారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.16 అడుగుల రోడ్డును 12 అడుగులు వేయడం వల్ల కొంతమేరకు ప్రయాణికులు ఇంకా ఇబ్బందులు ఎదుర్కొంటూనే ఉన్నారు. ఈ మార్గాన ప్రతిరోజు స్కూల్ బస్సులు, ఆటోలు, ట్రాక్టర్లు, ఎక్కువగా తిరగడం వల్ల, ఒక వాహనం ముందుకు వెళ్లేటప్పుడు మరొక వాహనం ఎదురుగా వస్తే, సీసీ రోడ్డును తప్పించి( క్రిందకు దిగి) మరొక వాహనం వెళ్ళవలసిన పరిస్థితి ఏర్పడింది.దీనివల్ల వాహనదారులు అనేక విధాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రమాదాల బారిన పడుతున్నారు.కావున తక్షణమే నూతనంగా సారపాక గ్రామపంచాయతీ సర్పంచ్ గా గెలుపొందిన గూగులోత్ కిషోర్ శివరాం నాయక్ నూతనంగా ఏర్పడిన పాలకవర్గ సభ్యులు... సీసీ రోడ్డుకు ఇరువైపులా మట్టి పోయించి వాహనదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని కోరుకుంటున్న సారపాక గ్రామ ప్రజలు.

## కారోబార్ లపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి:బెల్లంపల్లి మండల కారో బార్ల సంఘం



**బెల్లంపల్లి జనవరి 06(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గంలో ఇటీవల సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన కొందరు సర్పంచలు అలాగే మరికొందరు ఉప సర్పంచులు ప్రస్తుతం ఉన్న కారో బార్లపైన వ్యక్తి గత కక్షలకు పలుపడుతున్నారని మంగళవారం బెల్లంపల్లి మండల కారోబార్ల(బిల్ కలెక్టర్ల)సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఎంపీడీఓ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.గ్రామాల్లో చాలిచాలని జీతలతో ఎన్నో ఇబ్బందులను ఎదురుకుంటూ నిత్యం ప్రజల మధ్యలో వుంటూ ప్రజలకు ప్రభుత్వాలకు సేవ చేస్తున్న మమ్ములను కొందరు కొత్తగా గెలిచిన సర్పంచ్ లు కక్ష సాధింపులు చేస్తున్నారని,దీని వలన మేము ఎంతో మనోవేదనకు గురికావాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తిత్వం చేసారు. మేము వ్యక్తి గతంగా ఎవరికి పని చేయమని ప్రభుత్వ నిబంధనలకు లోబడి గ్రామ కార్యదర్శి,సర్పంచ్ ల ఆదేశాలకు కట్టుబడి పని చేస్తామని కానీ కొందరు సర్పంచ్ లు కొందరు సర్పంచ్ లు కావాలని కక్ష గట్టి మీరు పలానా పార్టీ వారని,మనసులో కొన్ని కుట్ర పూరిత ఆలోచనలతో మా పైన లేని పోనీ ఆరోపణలు చేయడం ఎంతవరకు న్యాయం అని వాపోయారు. సర్పంచ్ లకంటే కొందరు ఉప సర్పంచులె మరీ ఉత్సాహంతో సర్పంచులను డామినేట్ చేస్తూ ఆధిపత్యం చేలాయిస్తూ నా మాటే నడువాలని సర్పంచ్ లను తప్పుదోవ పట్టిస్తు వ్యక్తి గత కక్ష లకు పాల్పడుతున్నారు.దీన్ని మా కారోబార్ ల సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని ఇక ముందు ఇలాగే కొనసాగితే జిల్లా స్థాయిలో పెద్ద ఎత్తున ఆందోళలు కార్యక్రమాలు చేస్తామని అలాగే కలెక్టర్ డీపీవో లను కూడా కలిసి తమకు జరుగుతున్న వివక్షను తెలియజేస్తామని వివరించారు.ఇట్టి విషయాన్నీ ఎంపీడీఓ మహేందర్ సానుకూలంగా స్పందించినారు.వినతిపత్రం ఇచ్చినాదాంట్లో బెల్లంపల్లి కారోబార్లు అలాగే సిబ్బంది ఉన్నారు...

## కళాకారులను సన్మానించిన సర్పంచ్ మధు



**ఆలేరు జనవరి 6.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని శారాజీపేట గ్రామానికి చెందిన డప్పు కళాకారులు న్యూఢిల్లీలో ప్రదర్శనకు వెళుతున్న సందర్భంగా గ్రామ సర్పంచ్ కంతి మధు, ఉప సర్పంచ్ పుట్టల సునీత నరేష్, వార్డు సభ్యులు పెండ్యాల నాగరాజు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చిలుకు నాగరాజులు న్యూఢిల్లీ వెళ్తున్న కళాకారులను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శారాజీపేట గ్రామానికి చెందిన కళాకారులు న్యూఢిల్లీలో మెరుగైన ప్రదర్శన ప్రదర్శించి, గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామపుర ప్రముఖులు కంతి రాములు, రవి, రచ్చ ఆంజనేయులు, కంతి రాములు, పుట్టల దశరథ, జేరిపోతుల స్వామి, పుట్టల పర్షి, డప్పు కళాకారుల అధ్యక్షలు కంతి దిలీప్, ఉపాధ్యక్షులు జేరిపోతుల గణేష్, కార్యదర్శి గడ్డం బాబు, సభ్యులు అనిల్, శ్రీను, మహేందర్, నరేష్, హరిబాబు, రవి, రమేష్, విక్రమ్, పాండు, కే ప్రశాంత్, ఎం మహేందర్, పీ రమేష్, సందీప్, మల్లేష్, నాగరాజు, ప్రనిధర్, దినేష్, రమేష్, విజయ్, అజయ్, రవితేజ, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్: 36 గ్రాముల డ్రై గంజాయి స్వాధీనం

గంజాయి అమ్మిన కొన్న చర్యలు తప్పవు:2 టౌన్ ఎస్ఐ.కిరణ్ కుమార్



**బెల్లంపల్లి జనవరి 06(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని రైల్వే స్టేషన్లో గంజాయి అక్రమ రవాణా అలాగే విక్రయాలను అరికట్టడంలో భాగంగా మంగళవారం బెల్లంపల్లి టూ టౌన్ పోలీసులు చేపట్టిన ప్రత్యేక నిఘాలో ఒక వ్యక్తి నీ అరెస్టు చేసి, అతని వద్ద నుంచి 36 గ్రాముల డ్రై గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. బెల్లంపల్లి టూ టౌన్ ఎస్ఐ సి.హెచ్.కిరణ్ కుమార్ వారి సిబ్బందితో కూడిన బృందం సుమారుగా 12 గంటల ప్రాంతంలో సర్కిల్ పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, బెల్లంపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో ఒక వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించారు. అతడిని అదుపులోకి తీసుకుని విచారించగా,అతని వివరాలు కొనురి రామకృష్ణ(23)నివాసం మాలగురిజాల, బెల్లంపల్లి గా గుర్తించారు.రామక్రిష్ణ వద్ద నుంచి 36 గ్రాముల డ్రై గంజాయి ప్యాకెట్‌ను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం జరిపిన విచారణలో మహారాష్ట్రలోని బల్లార్షా రైల్వే స్టేషన్ వద్ద గంజాయిని తక్కువ ధరకు కొనుగోలు చేసి,ఇక్కడ విక్రయిస్తున్నట్లు రామకృష్ణ ఒప్పుకున్నాడు.నిందితుని వద్ద నుంచి గంజాయితో పాటుగా,ఒక సెల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా బెల్లంపల్లి టూ టౌన్ ఎస్.ఐ.కిరణ్ కుమార్ మాట్లాడుతూ..యువత భవిష్యత్తును నాశనం చేసే గంజాయి,డ్రగ్స్ విక్రయాలపై పోలీసులు కఠినంగా వ్యవహరిస్తారని స్పష్టం చేశారు.ఎవరైనా గంజాయి కొనుగోలు చేసినా,విక్రయించినా చట్టపరమైన తీవ్ర చర్యలు తప్పవని హెచ్చరించారు.గంజాయి ఇతర మాదక ద్రవ్యాల కొనుగోలు,అమ్మకాలు లేదా రవాణాకు సంబంధించిన సమాచారం ఏమైనా తెలిస్తే,వెంటనే పోలీసులకు తెలియజేయలని ప్రాలకు విజ్ఞప్తి సీగేసారు. అలాగే సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయన్నారు.మాదక ద్రవ్యాల రహిత సమాజం కోసం ప్రజలు పోలీసులకు సహకరించాలనివారు కోరారు...

## జాతీయస్థాయి బెంచ్ ప్రెస్ పోటీలకు ఎంపికైన భద్రాద్రి జిల్లా జట్టు

– జిల్లా జనరల్ సెక్రటరీ జి వి రామిరెడ్డి.



**కొత్తగూడెం, జనవరి 06 (అఖండ భూమి న్యూస్):** కొత్తగూడెం జిల్లాకు చెందిన బెంచ్ ప్రెస్ క్రీడాకారులు డిసెంబర్ 13, 14 తేదీలలో ఖమ్మం లో జరిగిన బెంచ్ ప్రెస్ పోటీలలో బంగారు పతకాలు సాధించి ఈ నెల 7 నుంచి 11 వరకు హర్యానా లోని ఫరిదాబాద్ లో జరిగే జాతీయ స్థాయి బెంచ్ ప్రెస్ పోటీలకు భద్రాద్రి జిల్లాకి చెందిన వి.మల్లేష్ ,డి వి శంకర్ రావు, రంగారావు,భవానీశంకర్,రవీందర్ రెడ్డి, ఎస్ నాగరాజు,హర్షద్, పాండురజు,సి హెచ్ నాగరాజు,బి శేషు, అనే క్రీడాకారులు ఎంపికవడం జరిగింది.వీరు గతంలో అనేక జిల్లా,రాష్ట్ర,జాతీయస్థాయి పోటీలలో,సత్తా చాటినట్లు ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ ఎంపికైన క్రీడాకారులను పట్టణ ప్రముఖులు, రాజకీయ నాయకులు, పలు క్రీడా సంఘాల నాయకులు, తదితరులు అభినందించడం జరిగింది.

## గ్యాస్ వినియోగదారులకు కేవైసీ తప్పనిసరి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 06 (అఖండ భూమి న్యూస్):** ఎల్పీజీ (ఎల్ పి. జి) వినియోగదారులు సబ్సిడీ, గ్యాస్ సిలిండర్ బుకింగ్లో అంతరాయం కలగకుండా ఉండాలంటే కేవైసీ(ఖ్జ) పూర్తి చేయడం తప్పనిసరి అని గ్యాస్ సంస్థలు స్పష్టం చేశాయి. సబ్సిడీ దుర్వినియోగాన్ని అరికట్టేందుకు, నకిలీ కనెక్షన్లను తొలగించేందుకు కేంద్ర పెట్రోలియం శాఖ ఈ నిర్ణయం తీసుకుంది. గ్యాస్ ఏజెన్సీల ద్వారా లేదా ఆన్లైన్ యాప్స్ ద్వారా వినియోగదారులు తమ ఆధార్, బయోమెట్రిక్ వివరాలను ధృవీకరించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

# నేను ఏ తప్పు చేయలేదు...

నన్ను నా భార్యను అక్రమంగా కిడ్నాప్ చేశారు...

అమెరికా న్యాయస్థానంలో వెనిజులా అధ్యక్షలు మధురో వాదనలు....




**న్యూయార్క్ జనవరి 6. (అఖండభూమి న్యూస్):** నేను ఏ తప్పు చేయలేదని అమెరికా న్యాయస్థానంలో వెనిజులా అధ్యక్షలు నికోలాస్ మధురో తన వాదనలను వినిపించారు. వెనిజులా పై దాడి చేసి ఆ దేశ అధ్యక్షలు నికోలస్ మధురో, ఆయన సతీమణి సిలియా ఫ్లోర్స్ లను అమెరికా అధికారులు న్యాయస్థానంలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా నికోలస్ మధురో తన వాదనలను వినిపిస్తూ తాను ఒక దేశ అధ్యక్షునిగా పదవిలో ఉన్న విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. మధురో పై ఉన్న నార్కో టెర్రరిజం ఆరోపణలను న్యాయమూర్తి అల్విన్ హెల్లర్ టెన్ చదివి వినిపించగా అందుకు మధురో సమాధానం ఇస్తూ, తాను నిర్దోషినని, తనకు ఏ తప్పు తెలియదని వాదనలు వినిపించారు.....

# ఎస్సీ ఎస్టీ బీసీ మత మైనారిటీలైన బహుజనులకు రాజ్యాధికారం రావాలని పనిచేస్తున్న ఏకైక పార్టీ బిఎస్పి

- రానున్న ఎంపిటిసి జడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు బిఎస్పీ సిద్ధం
- సర్వ సమానత్వం కోసం పాటుపడుతున్న బిఎస్పీ నీ మరియు బిఎస్పీ పార్టీ నుండి పోటీ చేసే అభ్యర్థులను ప్రజలు గెలిపించాలి
- బీఎస్పీ భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షులు పడిగల వెంకట్



**చర్ల, జనవరి 06 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి జిల్లా చర్ల మండలంలో బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల కమిటీ సమావేశం పార్టీ మండల అధ్యక్షులు కొండా చరణ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి పార్టీ భద్రాచలం నియోజకవర్గ అసెంబ్లీ అధ్యక్షులు పడిగల వెంకట్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పడగల వెంకట్ మాట్లాడుతూ...మహనీయులను స్మరించుకుంటూ ఈరోజు చర్ల మండలంలో మండల కమిటీ సమావేశం నిర్వహించుకోవడం జరిగిందని అన్నారు. బెహన్ కుమారి మాయావతి ఆదేశాల మేరకు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రహీం శేఖర్ ఆదేశాల మేరకు భవిష్యత్తు కార్య చరణకు సంబంధించిన విషయాలను ఈ సమావేశంలో చర్చించుకోవడం జరిగిందని అన్నారు అందులో భాగంగానే రానున్న ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల్లో బహుజన్ సమాజ్ పార్టీ చర్ల మండలంలోని అన్ని స్థానాలకు పోటీ చేస్తుందని తెలియజేశారు. కాంగ్రెస్ టిఆర్ఎస్ బిజెపి పార్టీలు అగ్రవర్ణ ఆదిపత్య కుల భావాజాలం కలిగిన జాతులను రాజ్యాధికారంలోకి తీసుకురావడం కోసం సంపదను కట్టబెట్టడం కోసం ప్రయత్నాలు చేస్తున్నాయని విమర్శించారు బహుజన్ సమాజ్ పార్టీ మాత్రమే ఎస్సీ, ఎస్టీ బీసీ మత మైనారిటీ ప్రజలైన బహుజనలకు రాజ్యాధికారం రావాలని నిరంతరం కృషి చేస్తుందని అన్నారు సమాజంలో ఎవరు ఎంత జనాభా కలిగి ఉన్నారో అంత వాటా సమానంగా పంచాలని సర్వ సమానత్వం కోసం పాటుపడుతున్నటువంటి బిఎస్పీకి అధికారం ఇవ్వడం ద్వారా సమాజంలో శాంతి నెలకొల్పబడుతుందని సంపద సమానంగా పంచబడుతుందని తెలిపారు భారత రాజ్యాంగం రక్షణ కోసం అమలు కోసం నిరంతరం పాటుపడే పార్టీ బిఎస్పి అని అన్నారు ఈ ప్రాంతంలో బిఎస్పి గెలవడం ద్వారానే అభివృద్ధి జరుగుతుందని తెలియజేశారు. ఈ విషయాన్ని ప్రజలు మేధావులు విద్యావంతులు యువకులు, విద్యార్థులు అందరూ గమనించాలని కోరారు. బహుజనులు ఐక్యంగా బీఎస్పీ నుంచి పోటీ చేసే అభ్యర్థులను గెలిపించుకోవాలని రానున్న ఎన్నికల్లో బహుజనుల సత్తా చూపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ మాజీ ఇన్చార్జి పార్టీ సీనియర్ నాయకులు సామల ప్రవీణ్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సోయం శ్రీమూర్తులు, పార్టీ మండల కార్యదర్శి గుర్రాల విజయ్ కుమార్, పార్టీ మండల ఉపాధ్యక్షులు ఎస్ కే జహీరుద్దీన్ భాష, పార్టీ మండల ఈసీ మెంబర్ మల్లం జోగయ్య పార్టీ నాయకులు రాజు తదితరులు పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మికులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు చేయాలి



- సైదగౌని వెంకట్ గౌడ్ కేజీ కేఎస్ జిల్లా అధ్యక్షులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 06 (అఖండ భూమి న్యూస్):** కాంగ్రెస్ పార్టీ కల్లుగీత కార్మికులకు ఎన్నికల సందర్భంగా ప్రణాళికలో ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి అమలు చేయలేదని వాటి అమలుకు ఐక్యంగా ఉద్యమిద్దమని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సైదగౌని వెంకట్ గౌడ్ తెలిపారు. కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశన్నీ కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సీనియర్ సిటిజన్ ఫోరం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2 సంవత్సరాల కాలంలో ఎన్నోసార్లు మంత్రులను, అధికారులను కలిసి వినతి పత్రాలు ఇచ్చామని, సూర్యాపేటలో వేలాది మందితో గీతన్నల రణభేరి నిర్వహించామని అన్నారు. ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వృత్తిలో ప్రమాదం జరిగిన వారికి ఇవ్వాల్సిన ఎక్స్ గ్రేషియా రెండు సంవత్సరాల నుండి ఇవ్వడం లేదని, మేనిఫెస్టోలో మాత్రం నెల రోజుల లోపు ఇస్తామని చెప్పారన్నారు. ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆవిష్కరణ చేసిన కాటమయ్య రక్షణ కవచం 20 వేలు మాత్రమే పంపిణీ చేశారని, మిగతా వృత్తి చేసే వారందరికీ ఇవ్వాలన్నారు. నైస్ రోడ్డులోని నీరా కేఫ్ మూత పడిందని, నందనములోని ప్రాజెక్టు ప్రారంభించలేదని అన్నారు. ప్రమాదానికి గురయ్యే వారికి టాడి కార్పొరేషన్ నుంచి ఇచ్చే ఆర్థిక సహాయం నిలుపుదల చేశారని, వీటిని వెంటనే కొనసాగించాలన్నారు. ఏజెన్సీ ఏరియాలోని సొసైటీలను పునరుద్ధరించాలని, ట్యాంక్ బండ్ పై పాపన్న విగ్రహం పెడతామని, జనగామ జిల్లాకు పాపన్న పేరు పెడతామని, వృత్తి పెన్షన్ 4 వేలకు, ఎక్స్‌గ్రేషియా 10 లక్ష లకు పెంచుతామని ఇచ్చిన హామీలు ఇప్పటికైనా అమలు చేయాలని లేని పక్షంలో భవిష్యత్ లో పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు, ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు శంకర్ గౌడ్, స్వామి గౌడ్, నారాగౌడ్, రమేష్ గౌడ్, గంగారాజ్ గౌడ్, అంజాగౌడ్, రమేష్ గౌడ్, నటరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఎవరి సొత్తు ఎవరి జాగీరు కాదు

**సూర్యాపేట, జనవరి 06 (అఖండ భూమి న్యూస్):** సూర్యాపేటలో కాంగ్రెస్ పార్టీ ఎవరి సొత్తు కాదు అని ఎవరి జాగిరు కాదు అని తెలంగాణ రాష్ట్ర పర్యటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జె ఫంక్షన్ హాల్ లో మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. వచ్చే పది సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ పాలనే నడుస్తుంది అని అన్నారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో సూర్యాపేట నియోజకవర్గంలో 117 గ్రామ పంచాయతీలకు 73 కి పైగా సర్పంచ్ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ గెలుచుకుందని అన్నారు. భవిష్యత్తులో బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చే పరిస్థితి లేదని సర్పంచ్ కౌన్సిలర్ ఎన్నికలు జరిగితే అభ్యర్థులు దొరికే పరిస్థితి లేదని ఎద్దేవా చేశారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో 48 వార్డులు మొత్తం గెలుచుకొని మున్సిపాలిటీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మహిళలకు ఉచిత బస్సును, ఆరోగ్యశ్రీ, 500 రూపాయలకే గ్యాస్, 200 యూనిట్ల ఉచిత కరెంటు, సన్న బియ్యం, రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేశారు అని అన్నారు. 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిన ఘనత రేవంత్ రెడ్డికే దక్కుతుందని అన్నారు. సూర్యాపేట కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భయపడాల్సిన అవసరం లేదని రెండు వర్గాలు ఉన్నాయి మాకు టికెట్ రాదు అనే సందేహం అసలే వద్దని పార్టీలో పని చేసిన ప్రతి ఒక్కరికి టికెట్ వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోవడం జరిగిందని అయినా సూర్యాపేటలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని అన్నారు. ఒక్కరు ఇద్దరి బ్రోకర్ల వల్ల కాంగ్రెస్ పార్టీ భ్రష్టు పడుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటే ఎవరి అబ్బ సొత్తు కాదు అని అందరూ త్యాగాల తోటి కాంగ్రెస్ పార్టీ నిర్మాణం జరిగిందని అన్నారు. గెలిచే నాయకులకే టికెట్ ఇచ్చి రాబోయే రోజుల్లో మున్సిపాలిటీని గెలుచుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ రవిబాబు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా, ఓబీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తండు శ్రీనివాస్ యాదవ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, డాక్టర్ రామ్మూర్తి, మాజీ కౌన్సిలర్ వెలుగు వెంకన్న, వెలుగు వెంకన్న, యాట వెంకన్న, ఉపేందర్, దేవేందర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ వార్డు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



# మోడీ మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన జి రాంజీ చట్టాన్ని రద్దు చేయాలి

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధాతథంగా కొనసాగించాలి....

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నరసింహ....





**ఆత్మకూర్ ఎం జనవరి 6. (అఖండభూమి న్యూస్):** కేంద్రంలోని బిజెపి సంకీర్ణ ప్రభుత్వానికి సారథ్యం వహిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన వికసిత్ భారత్ జి రామ్ జి 2025/197 చట్టాన్ని వెంటనే రద్దు చేసి, 2005 మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని గదా తరంగా కొనసాగించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నరసింహ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నాడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జి రాంజీ చట్టాన్ని రద్దుచేసి 2005 మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించే విధంగా గ్రామపంచాయతీలో తీర్మానం చేయాలని కోరుతూ యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు ఎం మండలంలోని కూరెళ్ళ గ్రామపంచాయతీ సర్పంచ్ గడ్డం ముత్తమ్మ, పంచాయతీ కార్యదర్శి విగ్నేష్ లకు కూలీలతో కలిసి వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో పోరాటాల ఫలితంగా గ్రామీణ పేదలకు, వ్యవసాయ కూలీల ఉపాధి కోసం 2005లో నాటి యూపీఏ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకువచ్చి, వందరోజుల గ్యారంటీ పని చూపించిందని గుర్తు చేశారు. ఆ చట్టం వల్ల గ్రామీణ ప్రాంతాలలో కూలీలకు, సన్న, చిన్న కారు రైతాంగానికి ఉపాధి దొరికి, గ్రామీణ ప్రజల ఆర్థిక, సామాజిక స్థితిగతులలో మార్పులు వచ్చాయని చెప్పారు. కరోనా కష్టకాలంలో కూడా 100 రోజుల పని ద్వారా ప్రజలు కడుపు నింపుకున్న విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. ప్రధానంగా పొట్ట చేత పట్టుకుని పని కోసం వలసలు పోయే దళితులు, గిరిజనులు, వెనకబడ్డ తరగతులకు సంబంధించిన ప్రజలకు అండగా ఉండి, వలసలను కూడా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నివారించిందని అన్నారు. గ్రామీణ పేదలకు ఆర్థికంగా ఉపయోగపడుతున్న ఉపాధి హామీ చట్టాన్ని నీరు కార్చడం కోసం అధికారం చేపట్టిన నాటి నుండి నరేంద్ర మోడీ ప్రభుత్వం కుట్రలు చేస్తూ, ఎత్తివేయడానికి సాకులు వెతుకుతోందని ఆరోపించారు. ప్రతి బడ్జెట్లో ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గిస్తూ, కొత్త కొత్త జీవోలు తీసుకువస్తూ, కూలీలను ఉపాధి హామీ పనికి రాకుండా భయభ్రాంతులకు గురిచేస్తుందని మండిపడ్డారు. ప్రస్తుతం మహాత్మా గాంధీ పేరును మార్చి చట్టంలో ఉన్న కూలీల హక్కులను తొలగిస్తూ, ఉపాధి హామీ పథకంలో కూలీలకు ఉన్న హక్కులను తొలగించి, మతకోణంలో జి రాంజీ చట్టం తెచ్చి, ఉపాధి కార్మికుల హక్కులను మొత్తం మంటగల్పుతోందని ఈ సందర్భంగా ఆయన కేంద్ర ప్రభుత్వ విధానాలపై విరుచుకుపడ్డారు. గత చట్టం ప్రకారం 90% బాధ్యత (నిధులను) కేంద్ర ప్రభుత్వం భరించాల్సి ఉంటే, నూతన చట్టంలో 60 శాతానికే పరిమితం చేసుకొని, రాష్ట్రాలపై 40 శాతం విధించేందుకు ప్రయత్నించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. 125 రోజుల పేరుతో 60 రోజుల పని బంద్ పెట్టడం ఏమిటని నిలదీశారు. వెంటనే మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన జి రాంజీ చట్టాన్ని రద్దుచేసి, ప్రస్తుత మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని యధాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కూలీలకు రెండు రోజుల పని దినాలను పెంచి, రోజుకు 800 రూపాయల కనీస వేతనాన్ని పెంచేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీల హక్కుల కోసం దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఈ సంఘాల సమన్వయ కమిటీ జిల్లా నాయకులు వేముల బిక్షం, ఉప సర్పంచ్ అనంతుల రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి తుమ్మలగూడెం యాదగిరి, నాయకులు, వ్యవసాయ కూలీలు భాషబోయిన రాములు, బుగ్గయ్య, కే అంజయ్య, సత్యనారాయణ, శ్రీను, ఉప్పలయ్య, వెంకటయ్య, యాదయ్య, లింగయ్య, సర్వయ్య, ఎల్లయ్య, యాదమ్మ, రాజమ్మ, పద్మ, ఆండాలు, కళమ్మ, మల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు....

# మటన్ ప్రియులు ఈ పదార్థాలు తింటే డేంజర్ ఫుడ్ పాయిజన్ తప్పదు..!




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 06 (అఖండ భూమి న్యూస్):** మటన్ ప్రియులు .ఈ వార్త మీకోసమే, ఇష్టం తో మటన్ తిన్న తర్వాత కింద చెప్పబోయే పదార్థాలు తింటే మీ పని అయిపోయినట్లే.. ప్రాణాలకే డేంజర్. అంటున్నారునిపుణులు. పాలు - పాల ఉత్పత్తులు: మటన్ లేదా చికెన్ తిన్న వెంటనే పాలు, పెరుగు లేదా మజ్జిగ తీసుకోకూడదు. మాంసాహారం, పాల ఉత్పత్తులు రెండూ విరుద్ధ స్వభావం కలవి. ఇవి కలిసి జీర్ణ ప్రక్రియను నెమ్మదింపజేసి, ఫుడ్ పాయిజనింగ్ లేదా చర్మ సమస్యలకు దారితీసే అవకాశం ఉంది. జీర్ణక్రియను మెరుగుపరచడానికి రసం తీసుకోవడం ఉత్తమం.

తేనెతో ప్రమాదం: మటన్ శరీరంలో వేడిని కలిగిస్తుంది. తేనె కూడా ఉష్ణ గుణం కలిగినదే. ఈ రెండింటి కలయిక వల్ల శరీరంలో వేడి విపరీతంగా పెరిగి ఆరోగ్య సమస్యలు తలెత్తవచ్చు. అందుకే మటన్ తిన్న వెంటనే తేనెకు దూరంగా ఉండాలి.

భోజనం తర్వాత టీ: చాలా మందికి భోజనం తర్వాత టీ తాగే అలవాటు ఉంటుంది. కానీ మటన్ తిన్న తర్వాత టీ తాగడం వల్ల అజీర్ణం, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు వస్తాయి. గుండెల్లో మంట కలిగే ప్రమాదం ఉంది.

పండ్ల విషయంలో: ముఖ్యంగా అరటిపండు వంటి త్వరగా జీర్ణమయ్యే పండ్లను మటన్ తిన్న వెంటనే తినకూడదు. ఇది కడుపులో గ్యాస్ సమస్యలను సృష్టిస్తుంది. అలాగే అధిక చక్కెర లేదా అధిక కారం ఉన్న పదార్థాలు తీసుకుంటే నీరసంగా అనిపిస్తుంది.

ఆరోగ్యకరమైన జీర్ణక్రియ కోసం: మటన్ తిన్న తర్వాత నీరు ఎక్కువగా తాగడం వల్ల జీర్ణక్రియ సులభతరం అవుతుంది. తిన్న వెంటనే పడుకోకుండా కనీసం 15-20 నిమిషాలు నడవడం మంచిది. మటన్‌ను వీలైనంత వరకు మధ్యాహ్న భోజనంలోనే తీసుకోవాలి. ఒకవేళ రాత్రి పూట తింటే పడుకోవడానికి కనీసం 3 గంటల ముందే తినాలి. కడుపు నిండా మాంసాన్నే కాకుండా కొంత భాగం కూరగాయలకు, మరికొంత నీటికి ఖాళీ ఉంచడం ఆరోగ్యకరం. అంటున్నారు ఆరోగ్య నిపుణులు.

# కౌన్సిలర్ అభ్యర్థుల నుంచి దరఖాస్తుల స్వీకరణ



**సూర్యాపేట, జనవరి 06 (అఖండ భూమి న్యూస్):** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం మున్సిపల్ కౌన్సిలర్ గా పోటీ చేసే ఆశావాహుల నుంచి టి పి సి సి ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సూర్యాపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. దరఖాస్తు చేసిన వారిలో 10 వ వార్డు నుంచి చింత వెంకన్న, 7 వ వార్డు నుంచి దైద రవి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా ఇన్చార్జ్ సాయి నేత తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీలో విద్యుత్ శాఖ సమస్యలపై సమావేశం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 06 (అఖండ భూమి న్యూస్):** ప్రజా పాలన లో భాగంగా మంగళవారం గజ్యా నాయక్ తండా గ్రామ పంచాయతీ పరిధి లో గల విద్యుత్ సమస్యలను వార్డుల వారిగా కరెంట్ పోల్స్, లూప్ లైన్స్, లో ఓల్టేజ్, కండటర్ గురుంచి గ్రామ పంచాయతీ లో సర్పంచ్ రావుల వినోద ప్రభాకర్ అధ్యక్షతన గ్రామ ప్రజలతో చర్చించారు. అనంతరం విద్యుత్ శాఖ కాలండర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ బిక్షపతి, విద్యుత్ అధికారులు డి ఇ శ్రీనివాస్ ఎ ఈ తిరుపతి రెడ్డి, విద్యుత్ సిబ్బంది, పాలక వర్గం తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వర్కింగ్ ఉమెన్స్ వసతి గృహాన్ని సందర్శించిన బంద్రు





**హైదరాబాద్ జనవరి 6. (అఖండభూమి న్యూస్):** హైదరాబాదులోని కుషాయిగూడ లో గల వర్కింగ్ ఉమెన్స్ వసతి గృహాన్ని మంగళవారం నాడు రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్ ప్రభాకర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మహిళల వసతుల పట్ల పరిశీలించారు. పంట ప్రదేశాన్ని సందర్శించి, వంటలు వండారు. మహిళల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమెకు అధికారులు పూలబుకే అందించి స్వాగతం పలికారు....

# తిలక్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎస్సి ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చిలుక రాజనర్సు ఘన సన్మానం





**బెల్లంపల్లి జనవరి 06(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా ఎస్సిఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ నూతన సభ్యునిగా నియామకం అయిన చిలుక రాజనర్సు ను మంగళవారం బెల్లంపల్లి తిలక్ వాకర్స్ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఎస్సి ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చిలుక రాజనర్సు మాట్లాడుతూ...నాకు ఈ సన్మానం చేసిన తిలక్ వాకర్స్ సభ్యులందరికీ పేరు పేరున హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేసారు. అలాగే మన మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లి నియోజక వర్గంలో బెల్లంపల్లి పట్టణానికి చెందిన నాకు,నేను చేసిన సామాజిక ఉద్యమాలు అలాగే సమాజ సేవలను గుర్తించి నన్ను ఎస్సిఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యునిగా నియమించడం జరిగిందని అన్నారు.ముఖ్యంగా ఎస్టీఎస్టీ ల మీద దాడులు కానీ,దౌర్జన్యాలు కానీ,అలాగే హత్యలు అత్యాచారాలు భూ సమస్యలు లాంటి అన్ని విషయాలపై సమగ్రంగా పారదర్శకంగా విచారించి ఇట్టి విషయాలను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకునివెళ్లి సత్వరమే పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని,అలాగే ఈ నియామకం నా బాధ్యతను మరింత పెంచిందని నా ఈ బాధ్యతని మరింత బాధ్యతగా నిర్వర్తించి ఈ ఎస్సి ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీకే వన్నె తెచ్చాలా పనిచేసి మీ అదర అభిమానాన్ని పొందుతానని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో తిలక్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రంగు రామన్న, ఉపాధ్యక్షుడు లక్మన్ చారి,కోశాధికారి నాగేష్,రత్నం రాజన్న,గేల్లి జయరాం యాదవ్,కజ్జం రమేష్,వెంకట రాజం, ఏనుగు నరేష్ తదితరులు పాల్గొన్నారు...

# ఒక్కోకౌగిలింతలో ఒక్కో కహాని.. ......?







**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 06 (అఖండ భూమి న్యూస్):** మిత్రులారా బాధైనా, సంతోషమైన బిగి కౌగిలింతలతో మనసులోని భావాల్ని ఎదుటివారితో పంచుకోవడం మనకు అలవాటే....! తద్వారా మనసులోని భావోద్వేగాలు అదుపులోకొస్తాయి అని ఎంతో మంది మానసిక డాక్టర్లు (సైకియాట్రిస్ట్) చెబుతున్నారు. ఎన్నో పురాతన పుస్తకాల్లో రాశారు నిపుణులు. నిజంగానే కౌగిలింతకు అంత పవర్ ఉంది మరి! మనిషి మూడ్‌ని మార్చేసే శక్తి హగ్‌లో ( కౌగిలింత) కు ఉందని ఇప్పటికే పరిశోధకులు శాస్త్రీయంగా నిరూపించారు కూడా...! జాతీయ కౌగిలింతల దినోత్సవం'ను ప్రతి సంవత్సరం జరుపుకుంటారు. సందర్భానుసారంగాఏ కౌగిలింతకు ఏ అర్థముందో..? నిపుణుల మాటల్లో తెలుసుకొండి .అందుకే కౌగిలింతకూ ఉందో కహానీ...!వెనక నుంచి హత్తుకుంటే.. ఒక వ్యక్తి మిమ్మల్ని వెనక నుంచి హత్తుకున్నారంటే మీ రక్షణ గురించి వాళ్లు ఎంతో నిబద్ధతతో ఉన్నారని అర్థం. సహజంగా కేవలం ప్రేమికులు లేదా...! భార్య భర్తల్లోనే ఇలాంటి కౌగిలింతలు కనిపిస్తుంటాయి..! ఒకవేళ మాటల్లో చెప్పలేకపోతున్నా ఓ వ్యక్తి మిమ్మల్ని వెనకాల నుంచి గట్టిగా కౌగిలించుకున్నారంటే వారికి మీపై ఎంతో ప్రేమ, నమ్మకం ఉన్నాయని అర్థం...!కౌగిలింతకూ ఉందో కహానీ...!నిజమా కాదా....?మి.... మనసుకే తెలియాలి..!దాచేస్తే దాగదు కౌగిలింత కహాని..!

# కురుమ సర్పంచ్, ఉప సర్పంచ్ ఆత్మీయ సన్మాన సభకు అధిక సంఖ్యలో తరలిరావాలి....

కురుమ సంఘం నాయకుల పిలుపు....



**హైదరాబాద్ జనవరి 6. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి కురుమ సంఘం సామాజిక వర్గానికి చెందిన సర్పంచ్, ఉప సర్పంచ్ లుగా విజయం సాధించిన ప్రజా ప్రతినిధులకు హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే ఆత్మీయ సన్మాన సభ కార్యక్రమానికి కురుమ సామాజిక సంఘం ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ముత్త సంపత్ కురుమ పిలుపునిచ్చారు. మంగళవారం నాడు అఖండ భూమి న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం ఏ రాజకీయ పార్టీలకు అనుబంధం కాదని అన్నారు. కురుమ సామాజిక వర్గాన్ని రాజకీయంగా ఎదిగేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని చెప్పారు. అన్ని రాజకీయ పార్టీలు కురుమ సామాజిక వర్గం జనాభా దామాషా ప్రకారం అవకాశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో కురుమ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులు అధిక సంఖ్యలో గెలిచారని సంతోషం వ్యక్తం చేశారు. కురుమ సామాజిక వర్గానికి చెందిన సర్పంచులను ఏకతాటి పైకి తీసుకువచ్చి, కురుమలు అంటే సమాజంలో ఉన్న చిన్న చూపును దూరం చేసేందుకు ఈ ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. కురుమ సామాజిక వర్గం జనాభా తక్కువ ఉంది అనే దుష్ప్రచారాన్ని తిప్పికొడుతూ, కురుమలు అంటే గొర్రెలు కాదు, నమ్మకానికి ప్రతిరూపం అని చాటి చెప్పాలని కోరారు. కురుమజాతి ఆత్మగౌరవం, గుర్తింపు, అస్తిత్వం, ఉనికిని చాటి చెప్పుతూ ఐక్యంగా రాష్ట్రంలో అభివృద్ధి చెందేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

## ఐ ఆర్ సిటిసి టికెట్ బుకింగ్ సమయం పొడిగింపు




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 06 (అఖండ భూమి న్యూస్):** రైలు టికెట్ల అక్రమ విక్రయాలకు అడ్డుకట్ట వేసేందుకు ×=జుజ బుకింగ్ నిబంధనలను కఠినతరం చేసింది. జనవరి 5 నుంచి ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు కేవలం ఆధార్ వెరిఫైడ్ వినియోగదారులు మాత్రమే టికెట్లు బుక్ చేసుకునే వీలుంటుంది. జనవరి 12 నుంచి ఉదయం 8 నుంచి అర్ధరాత్రి 12 గంటల వరకు ఈ సమయాన్ని పొడిగించనున్నారు. తత్కాల్ బుకింగ్స్కు ఇప్పటికే ఆధార్ అథెంటికేషన్ తప్పనిసరి చేసిన సంగతి తెలిసిందే.

## కార్పొరేట్ శక్తుల కోసం తీసుకు వచ్చిన జీవోను రద్దు చేయాలి

### మంత్రులను కలిసిన మంద కృష్ణ...



**హైదరాబాద్ జనవరి 6. (అఖండభూమి న్యూస్):** లీడ్ క్యాప్ భూముల పరిరక్షణ కోసం కృషి చేయాలని కోరుతూ మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఆట్లూరి లక్ష్మణ్ కుమార్ లను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, తుంగతుర్తి ఎమ్మెల్యే మందకృష్ణ మాదిగ తో కలిసి శాసనసభ ఆవరణలో మంగళవారం నాడు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ కలిశారు. ఆయన మాట్లాడుతూ లీడ్ క్యాప్ భూములను కార్పొరేట్ షర్టకు కట్టబెట్టడం కోసం తీసుకువచ్చిన జీవోను తక్షణమే రద్దు చేయాలని మంత్రులను కోరారు. ఇప్పటికే ఇచ్చిన లీజులను రద్దు చేయాలని సూచించారు. రీడ్ క్యాప్ భూములను రక్షంచాలని మంత్రులను కోరారు. సానుకూలంగా స్పందించిన వారు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి, సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు....

## రానున్న ఎంపీటీసీ, జడ్పిటిసి, మున్సిపల్ ఎన్నికలలో గులాబీ గుబలించాలి....

### మాజీ ఎమ్మెల్యే సునీత పిలుపు.






**యాదగిరిగుట్ట జనవరి 6. (అఖండభూమి న్యూస్):** రానున్న మున్సిపల్, ఎంపీటీసీ, జడ్పిటిసి స్థానాలకు జరగనున్న ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్రెడ్డి పార్టీ శ్రేణులకు దశా దిశా నిర్దేశం చేశారు. మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆమె పాల్గొని రాబోయే మున్సిపల్ ఎన్నికలపై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, గత ప్రభుత్వం పై నిరంతరం ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో తిప్పికొట్టేందుకు పార్టీ శ్రేణులు సమర్థం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కర్రె వెంకటయ్య, యాదగిరిగుట్ట పట్టణ ప్రధాన కార్యదర్శి పాపట్ల నరహరి, నాయకులు బూడిద ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు....

## శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో హరే రామ నామ జప యజ్ఞం





**రాజపేట జనవరి 6. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల కేంద్రంలోని మహిమాన్విత శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో సోమవారం రాత్రి హరే రామ నామాజిక యజ్ఞ భజన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం మర్కుక్ శ్రీ బావా నంద స్వామి వారి ఆశీస్సులతో ఆదరాశిపల్లి శ్రీధర్ శర్మ పర్యవేక్షణలో రాజపేట శాఖా అధ్యక్షులు నంగునూరు రాజు, ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం మంగళహారతి, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిర్రు సుదర్శన్, కోనూరు బిక్షపతి, నల్ల శేఖర్, ఉప్పల స్వప్న రమేష్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు....

## నేడే గ్రామసభ....




**ఆలేరు జనవరి 6. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామపంచాయతీ కార్యాలయంలో నేడు సర్పంచ్ జయమ్మ ఆధ్వర్యంలో గ్రామసభను నిర్వహిస్తున్నట్లు గ్రామపంచాయతీ కార్యదర్శి తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, యువకులు, గ్రామస్థాయి అధికారులు, తదితరులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు...

## మున్సిపల్ ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపించండి

### రానున్న మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో సిపిఎం పోటీ.....

### సిపిఎం వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయి కుమార్




**సూర్యాపేట,జనవరి 06,(అఖండ భూమి న్యూస్ ):** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయి కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం సూర్యాపేట పట్టణంలోని 9వ వార్డులో జరిగిన సిపిఎం పార్టీ వన్ టౌన్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో సిపిఎం పార్టీకి పట్టున్న స్థానాల్లో ఒంటరిగా పోటీ చేస్తామన్నారు. నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడే సిపిఎం అభ్యర్థులను గెలిపిస్తే మున్సిపల్ కౌన్సిల్ లో ప్రజా సమస్యలపై పాలకులను నిలదీస్తారని అన్నారు. ప్రశ్నించే గొంతులను గెలిపించాలన్నారు. సూర్యాపేట పట్టణంలో అనేక సమస్యలు ఉన్నాయని ఆ సమస్యల పరిష్కారం కోసం సిపిఎం దశలవారీగా ప్రజా ఉద్యమాలను నిర్వహించేందుకు ప్రజా పోరుబాటను నిర్వహిస్తామన్నారు. సూర్యాపేట పట్టణంలో అనేకమంది ఇళ్ల స్థలాలు లేక ఇబ్బందులు పడుతున్నారని అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలం ఇచ్చి, ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు మామిడి పుల్లయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు శశిరేఖ, భాగ్యమ్మ, జయమ్మ, పిట్టల రాణి, ఒట్టే ఎర్రయ్య, రాచూరి జానకిరాములు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థలతో సంబంధం లేకుండా ఆర్టీసీ బస్సులను పల్లె పల్లెకు నిత్యం నడపాలి

### శాసనసభలో ప్రస్తావించిన ప్రభుత్వ విప్...

**ఆలేరు జనవరి 6. (అఖండభూమి న్యూస్):** మహాలక్ష్మి పథకం ద్వారా నష్టాలలో ఉన్న ఆర్టీసీ లాభాల బాట పడుతుందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం నాడు శీతాకాల అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటికీ గ్రామాలకు సరిపోను బస్సులు లేకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు .ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపో పెద్దది అని యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపోకు ఎలక్ట్రికల్ బస్సులను కేటాయించాలని ఈ సందర్భంగా ఆయన సంబంధిత శాఖ మంత్రి, ముఖ్యమంత్రిని కోరారు. గ్రామాలలో పాఠశాలకు సెలవులు వచ్చిన సమయంలో బస్సులను నడపకపోవడం వలన ఆయా గ్రామాల ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాలను పెంచుకోలేక, తమ అవసరాల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన సమయంలో పడుతున్న బాధలు వర్ణాతీతం అని అన్నారు. విద్యాసంస్థలకు సెలవులు ఉన్న సమయంలో కూడా ఆర్టీసీ బస్సులను యధావిధిగా నడపాలని కోరారు. మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం ఏర్పాటు చేయడం వలన ఆర్టీసీ బస్సులకు మంచి డిమాండ్ ఉందని చెప్పారు.



మహిళలు అన్ని సమయాలలో ఆర్టీసీ బస్సుల సేవలను వినియోగించుకుంటున్నారని తెలిపారు. యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపోకు చెందిన బస్సులు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లడం వలన బస్సుల డిమాండ్ పెరిగిందని అన్నారు. ప్రయాణికుల ఇబ్బందులను పరిష్కరించేందుకు యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపోకు నూతనంగా ఎలక్ట్రికల్ బస్సులను అందజేయాలని కోరారు. తెలంగాణ తిరుపతి గా పేరుగాంచిన యాదగిరిగుట్ట దేవస్థానం కొండపైకి వెళ్లే బస్సులలో మహాలక్ష్మి పథకం వర్తించడం లేదని అన్నారు. ఈ నిర్ణయం ద్వారా నెలకువచ్చే ఆలయ ఆదాయంలో డిపోకు ఎక్కువ భాగం చెల్లించవల వస్తుందని చెప్పారు. కొండపైకి వెళ్లే బస్సులలో మహిళలకు మహాలక్ష్మి పథకం వర్తించేలా చూడాలని కోరారు. ప్రతి గ్రామానికి నూతనంగా ఎలక్ట్రికల్ బస్సులను పునరుద్ధరించాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. గత పదిహేళ్లలో ఆర్టీసీ సంస్థ మనుగడ కోసం ఆర్టీసీ ఉద్యోగులు చేసిన ఆందోళనలలో ఎంతో మంది చనిపోయారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ లాభాల్లోకి వచ్చి, సంస్థ పరిరక్షంచి, ఆదుకున్న ఘనతను ప్రజా ప్రభుత్వం పొందిందని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం నూతనంగా బస్సులను అందించాలని ప్రస్తావించారు. సానుకూలంగా స్పందించిన మంత్రి సాధ్యసాధ్యాలపై అధికారులతో చర్చించి, త్వరలో నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు....

## మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన జి రాంజీ చట్టాలు, నూతన లేబర్ కోడ్లు, విత్తన చట్టాన్ని, విద్యుత్ సవరణ బిల్లులను వెంటనే రద్దు చేయాలి

### జనవరి 19న భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న నిరసన సభను జయప్రదం చేయండి....

### తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు పిలుపు...

**మోత్కూర్ జనవరి 6. (అఖండభూమి న్యూస్):** కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్లు, జి రాంజీ చట్టాన్ని, విద్యుత్ సవర్ణ చట్టం, విత్తన చట్టాలను వెంటనే విరమించుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నరసింహ డిమాండ్ చేశారు. మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు పట్టణ కేంద్రంలోని యుటిఎఫ్ కార్యాలయంలో లేబర్ కోడ్లకు, జి రాంజీ చట్టం, విద్యుత్ సవరణ చట్టం, విత్తన చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు, రైతు సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బల్ళు యాదగిరి అధ్యక్షత వహించగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఇంకా తప్పకుండ సంవత్సరాలుగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజల హక్కులను కాలరాయడమే కాకుండా రాష్ట్రాల హక్కులను హరిస్తూ, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని ఆరోపించారు. దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలను అదానీ, అంబానీ వంటి బడా పెట్టుబడిదారులకు అప్పజెప్పుతున్నారని అన్నారు. వామపక్షల పోరాట ఫలితంగా




2005లో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ గ్యారెంటీ చట్టాలను తీసుకువచ్చిందని గుర్తు చేశారు. ఆ చట్టం ద్వారా కరువు, కరోనా సందర్భంగా గ్రామీణ ప్రజలకు అండగా నిలిచిందని అన్నారు. అలాంటి మహోన్నత చట్టాన్ని బిజెపి ప్రభుత్వం ఎత్తివేయాలని ప్రబుద్ధితోనే జి రామ్ జి చట్టం తెచ్చిందని మండిపడ్డారు. వెంటనే జి రామ్ జి చట్టాన్ని రద్దుచేసి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. కార్మిక సంక్షమం కోసం ఉన్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి, నూతన లేబర్ కోడ్ల పేరుతో తీసుకువచ్చిన కార్మిక చట్టాలు కార్మిక హక్కులను కాలరాస్తూ, సంక్షమాన్ని రద్దుచేసి, బడా పెట్టుబడిదారులకు ఊడిగం చేసేందుకు ఆ చట్టం దోహదపడుతుందని అన్నారు. కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా విత్తన బిల్లును, విద్యుత్ సవరణ చట్టం తీసుకువచ్చిందని ఈ చట్టాల ద్వారా రైతాంగం, పేద ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటారని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో ఉన్న సహజ వనరులను స్వదేశీ, విదేశీ కార్పొరేషన్ అప్పజెప్పడం, మత




విద్వేషాలు రెచ్చగొట్టడం బిజెపి సంకీర్ణ ప్రభుత్వానికి సారథ్యం వహిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వ విధానంగా మారిందని ఆరోపించారు. నరేంద్ర మోడీ ప్రభుత్వ విత్తనాలను తిప్పి కొట్టడానికి జనవరి 19న యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న నిరసన సభ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మీ రౌండ్ టేబుల్ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అవిశెట్టి అవిలి మల్లు, సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకట నర్సు, సిపిఐ మండల కార్యదర్శి అన్నేపు వెంకన్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పూర్నేని స్వామి రాయుడు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పానుగుల రమేష్, టిడిపి మండల అధ్యక్షులు బి.సత్యనారాయణ, వి ఆర్ పి జిల్లా అధ్యక్షులు ఎడ్ల నరేష్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మెతుకు అంజయ్య, ప్రజా సంఘాల నాయకులు తరిమల నరసయ్య, ఉయ్యాల అంజయ్య, ఎండి గాలిఫ్, గౌతమ్, తదితరులు పాల్గొన్నారు....

## రిజిస్ట్రేషన్ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి

**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ జనవరి 06 (అఖండ భూమి న్యూస్):** బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెం సబ్ రిజిస్టార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు భూములు రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రభుత్వం సులభతరం చేసిందని కలెక్టర్ తెలిపారు ఆన్ లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియ నమోదు వివరాలను అడిగి తెలుసుకున్నారు. రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఎదురవుతున్న ఇబ్బందులు, సమస్యలపై ఆరా తీశారు. మంగళవారం ఆ కార్యాలయంలో జరిగిన ఎనిమిది రిజిస్ట్రేషన్ ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. ఆన్ లైన్ లో సంబంధిత డాక్యుమెంట్లను పరిశీలించారు స్లాట్ బుకింగ్ ఆధార్ అనుసంధానంతో డాక్యుమెంట్ల నిక్షప్తం చేసే ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. భూమి మార్కెట్ ధర, ప్రభుత్వ విలువను తెలుసుకొనేందుకు నిజాంపట్నం మండలం మంచి వచ్చిన శ్రీనివాసరావుతో కలెక్టర్ మాట్లాడారు ఆముదాలపల్లి గ్రామంలో భూమి మార్కెట్ విలువను తెలుసుకోవడానికి రూ.50లను చలానా కట్టినట్లు కలెక్టర్ కు సదరు వ్యక్తి వివరించారు చలానా ఆధారంగా ఆన్ లైన్ నుంచి జారీ చేసిన ఆ భూమి మార్కెట్ ధర ప్రక్రియను



కలెక్టర్ నిశితంగా పరిశీలించారు రిజిస్ట్రేషన్ కార్యాలయం పోర్టల్ ద్వారా జరిగే క్రయవిక్రయాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సదరు పట్టా భూముల డాక్యుమెంట్ల ధ్రువీకరణ ప్రక్రియ అమ్మకందారులు కొనుగోలుదారుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన వారి వేలి ముద్రలు ఐరిష్ నిక్షప్తం చేసే విధానాలను ఆయన పరిశీలించారు పిట్టలవానిపాలెం మండలంలో 1957 సంవత్సరంలో ఏర్పాటు చేసిన రిజిస్టార్ కార్యాలయం దస్త్రాలను పరిశీలించారు



రిజిస్టార్ కార్యాలయంలో డాక్యుమెంట్లు నిల్వ గదిని ఆయన పరిశీలించారు 1957-58 సంవత్సరాల నాటి దస్త్రాలను ఆయన పరిశీలించారు సబ్ రిజిస్టార్ డిప్యూటేషన్ పై వెళ్లినప్పటికీ కార్యాలయం సీనియర్ సహాయకులు పఠాన్ హుస్సేన్ ఖాన్ చేస్తున్న రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఆయన పరిశీలించారు ప్రభుత్వ సేవలు ప్రజలకు సులభతరంగా చేరాలని ఆయన పలు సూచనలు చేశారు. ఆయన వెంట పీవీపాలెం తహసీల్దార్ వెంకటేశ్వరావు సబ్ రిజిస్టర్ కార్యాలయం సిబ్బంది తదితరులు ఉన్నారు.

## గూడవల్లి ఎల్. వి. ప్రసాద్ నేత్ర వైద్యశాలలో పరీక్షలు





**(రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జ్. సిహెచ్. రాంబాబు జనవరి 06 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని రిటైర్డ్ ఉద్యోగి పీటా వెంకటేశ్వర్లు ఆరోగ్యకరమైన ప్రకృతి వ్యవసాయ ఆధారిత ఉత్పత్తులను వినియోగించడం ద్వారా మెరుగైన ఆరోగ్యాన్ని సంరక్షంచుకోగలుగుతామని రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి పీటా వెంకటేశ్వర్లు అన్నారు. గూడవల్లి ఎల్వి ప్రసాద్ నేత్ర వైద్యశాల ఆధ్వర్యంలో మంగళవారం ఏమినేని వారి పాలెం లో ఉచిత నేత్ర వైద్య పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు. శిబిరానికి స్థానికులు రమణ మాస్టారు, కోటయ్య లు అధ్యక్షత వహించారు. శిబిరంలో 51 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించగా వీరిలో 18 మంది కంటి శుక్ల ఆపరేషన్లకు అర్హులైన వారిగా గుర్తించినట్లు టెక్నీషియన్ దేవరకొండ యమునా తెలిపారు. మరో 20 మందికి కళ్ళజోళ్ళు అవసరమైన వారిగా గుర్తించినట్లు తెలిపారు. వీరికి నేడు మరోసారి గూడవల్లి ఎల్.వి.ప్రసాద్ నేత్ర వైద్యశాలలో పరీక్షలు చేసి ఆపరేషన్లకు అర్హులైన వారికి ఉచితంగా ఆపరేషన్లు చేయనున్నట్లు, మిగిలిన వారికి కళ్ళజోళ్ళు కేటాయించనున్నట్లు సిబ్బంది తెలిపారు. ఆకుకూరలు, సేంద్రియ విధానం ద్వారా పండించిన కూరగాయలను కూరగాయ తినడం వల్ల కంటి చూపు మెరుగైన స్థితిలో ఉంటుందని, ఇతర కంటి సమస్యలు లేకుండా నిర్మూలించి నట్లు అవుతుందన్నారు. కార్యక్రమంలో స్థానికులు దాసరి సుబ్బారావు, ఏమినేని సుబ్రహ్మణ్యం ,కోటయ్య స్వామి ,స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమం,ముఖ్య అతిథులుగా ఎంపీడీవో రాజు మరియు గారపాటి



**ఆలమూరు, జనవరి 6(అఖండ భూమి న్యూస్):** ఆలమూరు మండలం పెదపళ్ళ గ్రామంలో రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో రాజు, చింతలూరు నీటి సంఘం అధ్యక్షులు గారపాటి శ్రీనివాస్ పాల్గొన్నారు.గ్రామంలో సుమారు 150 మంది పట్టాదారులకు ఎంపీడీవో పాస్ పుస్తకాలు పంపిణీ చేశారని విఆర్వో ఉదయకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి పంచాయతీ సెక్రటరీ వేణి, విఆర్వో ఉదయ్ కుమార్ పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న అన్న ప్రసాదా విచారణకు భక్తుల విరాళం

**(శ్రీశైలం జనవరి 06 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న అన్న ప్రసాదా విచారణకు భక్తుల విరాళంశ్రీశైలం దేవస్థానం నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణకు బి. పసందు, ఇండోర్, మధ్యప్రదేశ్ వారు అన్నప్రసాద వితరణ పథకానికి విరాళం రూ. 1,51,000/-లను పథకానికి అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు _. శివప్రసాదుకు అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి.




## శ్రీ సాక్షగణపతిస్వామికి విశేష అభిషేకం





**శ్రీశైలం జనవరి 06 (అఖండ భూమి న్యూస్):** లోక కల్యాణం కోసం దేవస్థానం సాక్షగణపతిస్వామి వారికి విశేష అభిషేకాన్ని నిర్వహించింది. కాగా ప్రతి బుధవారం, సంకటహరచవితిరోజులు మరియు పౌర్ణమిరోజులలో శ్రీసాక్షగణపతి వారికి ఈ విశేషఅభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా సర్కారిసేవగా నిర్వహించబడుతున్నాయి. ఈ ఉదయం సాక్షగణపతిస్వామివారికి పంచామృతాలతోనూ, పలుఫలోదకాలతోనూ, హరిద్రోదకం, గంధోదకం, పుష్పోదకం, కలశోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పార్చన, నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి. వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఈ గణపతి అభిషేకం వలన అనుకున్న పనులలో ఆటంకాలు తొలగి విజయం లభిస్తుందని చెప్పబడుతోంది. అలాగే కోరిన కోరికలు నెరవేరుతాయని, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలుగుతాయని, ముఖ్యంగా విద్యార్థులలో ఆలోచనా శక్తి పెరిగి విద్య బాగా వస్తుందని చెప్పబడుతోంది. కాగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. భక్తులు శ్రీశైల మహాక్షేత్రాన్ని సందర్శించినట్లుగా కైలాసంలో పరమేశ్వరుని వద్ద ఈ స్వామి సాక్ష్యం చెబుతాడని ప్రసిద్ధి. అందుకే ఈ స్వామి సాక్షగణపతిగా పేరొందాడు. చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు.

# నంచర్ల సోషల్ వెల్ఫేర్ గురుకుల విద్యార్థినిలకు ఫుడ్ పాయిజన్ కి కారకులైన వైస్ ప్రిన్సిపల్ అరుణనీ సస్పెండ్ చేయాలి



ఫుడ్ పాయిజన్ కు గురైన విద్యార్థినిలకు మెరుగైన వైద్యం అందించాలి.

సి.రాజు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి.

నంచర్ల సాంఘిక సంక్షమ గురుకుల పాఠశాలను సందర్శించిన ఏఐఎస్ఎఫ్ బృందం.

సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని విచారణ నిమిత్తం స్కూలుకు వచ్చిన డిసిఒ వాణికి ఏఐఎస్ఎఫ్ నేతల వినతి.



**మహమ్మదాబాద్. జనవరి 6. అఖండ భూమి న్యూస్:** మహమ్మదాబాద్ మండల పరిధిలోని నంచర్ల సాంఘిక సంక్షమ గురుకుల పాఠశాల వైస్ ప్రిన్సిపల్ అరుణ నిర్లక్ష్యంతో పాఠశాల విద్యార్థినులు దాదాపు 20 మందికి పైగా తీవ్రమైన అస్వస్థతకు, వాంతులు,విరోచనాలకు గురయినారని,నిర్లక్ష్యంతో గురుకుల విద్యార్థినిల జీవితాలతో చెలగాటమాడుతున్న వైస్ ప్రిన్సిపల్ అరుణను తక్షణమే సస్పెండ్ చేయాలని విద్యార్థినిలకు ప్రభుత్వం మెరుగైన వైద్య సేవలు అందించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సి.రాజు డిమాండ్ చేశారు. నంచర్ల సాంఘిక సంక్షమ గురుకులంలో ఫుడ్ పాయిజన్ సంఘటన నేపథ్యంలో మంగళవారం అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఏఐఎస్ఎఫ్) ప్రతినిధి బృందం నంచర్ల గురుకుల పాఠశాలను సందర్శించి విద్యార్థులను పరామర్శించారు. అనంతరం ఫుట్ పాయిజన్ సంఘటన నేపథ్యంలో విచారణ నిమిత్తం గురుకుల స్కూలుకు వెళ్ళన డిసిఒ వాణికి సంఘటనపై సమగ్ర విచారణ జరపాలని బాధ్యత రహితంగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ విద్యార్థినీల జీవితాలతో చెలగాటమాడుతున్న వైస్ ప్రిన్సిపల్ అరుణని తక్షణమే సస్పెండ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ నేతలు వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా ఎస్.రాజు మాట్లాడుతూ ప్రభుత్వ గురుకులాల విద్యార్థినిలకు పోష్టికాహారం అందించాలని గొప్ప సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం వేలకోట్ల రూపాయలు ఖర్చు చేస్తుంటే నంచర్ల గురుకుల వైస్ ప్రిన్సిపల్ మాత్రం విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఏజెన్సీ కాంట్రాక్టర్ల కమిషన్లకు కక్కుర్తి పడుతున్నారని విమర్శించారు.ప్రిన్సిపల్ రమా అనారోగ్య కారణం చేత సెలవుల్లో ఉన్నదని ఆ ఇన్చార్జి ప్రిన్సిపాల్ గా బాధ్యతలు చూస్తున్న వైస్ ప్రిన్సిపల్ అరుణ 24 గంటలు స్కూల్లోనే ఉంటూ విద్యార్థుల యోగక్షమాలు చూడాల్సింది పోయి ఏ ఒక్క రోజు కూడా గురుకుల స్కూల్లో రాత్రి బస చేసిన దాఖలాలు లేవని అన్నారు.ఆదివారం వడ్డించిన నాసిరకమైన కుళ్లిపోయిన చైన్ తినడంతో విద్యార్థినిలకు వాంతులు విరోచనాలు అస్వస్థకు గురయ్యారని ఇది గుట్టు చప్పుడు కాకుండా మహ్మదాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స ఇప్పించారని అన్నారు.విద్యార్థినిల పట్ల ప్రిన్సిపల్,వైస్ ప్రిన్సిపల్ ఇతర కొద్దిమంది సిబ్బంది దురుసుగా ప్రవర్తిస్తూ ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.అభం శుభం తెలియని విద్యార్థినీలపై లేనిపోని నిందల మోపుతూ వేధింపులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.విద్యాబుద్ధులు, సామాజిక విలువలు నేర్పాల్సిన ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ ఇతర కొద్దిమంది సిబ్బంది నిత్యం బాత్రూమ్స్ లో విద్యారీనీల రహస్య వీడియోలు ఉన్నాయని బ్లాయిల్ చేస్తూ విద్యార్థినీలను మానసిక, శారీరకంగా వేధింపులకు గురి చేస్తున్నట్లు తల్లిదండ్రుల ఆరోపణలు వస్తున్నాయని అన్నారు. మంచి జ్ఞానం అందించాల్సిన విద్యా దేవాలయంలో విద్యార్థినిలను మీకు లవర్స్ ఉన్నారని అంటూ నీచంగా బండ బూతులు తిడుతున్నట్లు కూడ తెలుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఎవరు ఏమి చేయలేరని ఎవరికైనా చెబితే మీ అంతు చూస్తామంటూ విద్యార్థినిలను బెదిరింపులకు గురిచేయడం అత్యంత బాధాకరమని అన్నారు.కనీసం విద్యార్థి సంఘాలను, మీడియా వారిని కూడా స్కూల్ లోనికి అనుమతించరని, భద్రత పేరుతో ఆడపిల్లలపై వారి ఆగడాలు,పెత్తనం అంతా ఇంతా కావని అన్నారు. ప్రశ్నించే విద్యార్థినిలపై తప్పుడు అభియోగాలు మోపడం షరా మామూలు అయిపోయిందని అన్నారు. నంచర్ల గురుకుల సంఘటనలపై తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని లేనిచో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, చర్యలు తీసుకోకుంటే ఇట్టి సమస్యపై ఉన్నత అధికారులు దృష్టికి తీస్కుళ్లడమే కాకుండా ప్రత్యక్ష కార్యచరణకు దిగుతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు శేఖర్,నరేష్,ధర్మ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి : కాంగ్రెస్ పార్టీ నాయకులు




**జనవరి 06 (అఖండ భూమి న్యూస్):** మహబూబ్‌నగర్ నియోజకవర్గం, హన్వాడ మండలం సల్లోని పల్లి వేపూరు ఇబ్రహీంబాద్ కొత్తపేట్ గోండ్లల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు గౌరవ మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారి ఆత్మీయ కానుకగా డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి. మహేందర్, డీసీసీ ప్రధాన కార్యదర్శి వేముల కృష్ణయ్య, హన్వాడ సర్పంచ్ ఈ సుధాకర్ టంకర కృష్ణ యాదవ్ యాదవ రెడ్డి శిల్ప రవివన్నాడా అంజన్న గంగిరెడ్డి హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నయ్య వి రమేష్ విజయ నాయక్ తదితర నాయకులు కలిసి విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు తన సొంత నిధులతో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే గొప్ప లక్ష్యంతో ఈ డిజిటల్ స్టడీ మెటీరియల్స్‌ను ఉచితంగా అందిస్తున్నారని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించి, ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు.

# చైనా మంజాపై సంపూర్ణ నిషేధం ఉ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు



ప్రజల భద్రతే లక్ష్యం, సంక్రాంతి నేపథ్యంలో ప్రత్యేక తనిఖీలు

**మహబూబ్ నగర్. జనవరి 06 (అఖండ భూమి న్యూస్):** మహబూబ్ నగర్ జిల్లా పరిధిలో చైనా మంజా (నైలాన్/సింథటిక్ దారాలు) ను పూర్తిగా నిషేధించినట్లు జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విధించిన నిషేధాన్ని ఉల్లంఘిస్తూ చైనా మంజాను విక్రయించినా, వినియోగించినా లేదా దాని వల్ల ఎవరికైనా ప్రమాదం సంభవించినట్లయితే సంబంధిత వ్యక్తులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాబోయే సంక్రాంతి పండుగను దృష్టిలో ఉంచుకుని, జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రత్యేక తనిఖీలు, నిఘా చర్యలు చేపట్టనున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. నైలాన్, సింథటిక్ దారాలతో తయారయ్యే చైనా మంజా పర్యావరణానికి తీవ్ర హాని కలిగించడమే కాకుండా, ప్రజలు, వాహనదారులు, పక్షులకు ప్రాణాపాయం కలిగించే ప్రమాదం ఉన్నట్లు పేర్కొన్నారు. గతంలో చైనా మంజాతో గాలిపటాలు ఎగురవేసే సమయంలో అనేక ప్రమాదాలు చోటుచేసుకున్నాయని, కొన్నిసార్లు గాలిపటాలు ఎగురవేసే వ్యక్తులు కూడా తీవ్రంగా గాయపడిన ఘటనలు నమోదయ్యాయని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ ప్రమాదాల నివారణ కోసమే చైనా మంజాపై సంపూర్ణ నిషేధం విధించబడిందని వివరించారు. చైనా మంజా విక్రయాలు లేదా వినియోగం చేసిన వారిపై పర్యావరణ పరిరక్షణ చట్టంఉ1986 ప్రకారం కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు. జిల్లా పరిధిలో ఎక్కడా చైనా మంజా విక్రయాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలు చైనా మంజాను పూర్తిగా దూరంగా ఉంచి, సాధారణ దారాలతో మాత్రమే గాలిపటాలు ఎగురవేయాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. గాలిపటాలు ఎగురవేసే సమయంలో తప్పనిసరిగా కరెంట్ స్థంభాలకు దూరంగా, మైదానాలు వంటి సురక్షతమైన ప్రదేశాల్లోనే ఎగురవేయాలని సూచించారు. అలాగే బిల్డింగులపై నుంచి గాలిపటాలు ఎగురవేసే వారు తగిన భద్రతా చర్యలు పాటించి అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని కోరారు. ఎవరైనా చైనా మంజా విక్రయాలు లేదా వినియోగం గమనించినట్లయితే వెంటనే డయల్ఉ100 కు లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 8712659360 కి సమాచారం ఇవ్వాలని జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ ప్రజలను కోరారు.

# ఈ సమయంలో గోళ్లు కత్తిరిస్తున్నారా..? అయితే ఇది మీకోసమే..!



మన ఇంట్లో పెద్దవాళ్లు తరచూ చెప్పే మాట.. రాత్రిపూట గోళ్లు కత్తిరించవద్దని.. ఇది ఒక సాధారణ సూచనలా అనిపించినా.. దీని వెనుక ఉన్న కారణాలు శాస్త్రం, ఆరోగ్యం, సంప్రదాయ విశ్వాసాలతో చాలా అనుబంధం కలిగి ఉంటాయి. ఈ అలవాటు ఎందుకు వచ్చిందో అర్థం చేసుకోవాలి. పురాతన నమ్మకాల ప్రకారం రాత్రిపూట కొన్ని చెడు శక్తులు ఎక్కువగా తిరుగుతాయట. ఆ సమయంలో గోళ్లు కత్తిరిస్తే ఆ శక్తులు మనకు కష్టాలు కలిగిస్తాయని అనుకునేవారు. కొందరు రాత్రిపూట చంద్రుడి శక్తి చాలా ఎక్కువగా ఉంటుందని నమ్ముతారు. గోళ్లు తీసేస్తే ఆ శక్తి తగ్గిపోతుందని కూడా భావించేవారు. శాస్త్రంలో కూడా రాత్రిపూట గోళ్లు కత్తిరించడం వల్ల శరీరం సమతుల్యత దెబ్బతింటుందని చెబుతారు. విద్యుత్ అందుబాటులో లేని రోజులలో రాత్రిపూట వెలుతురు చాలా తక్కువగా ఉండేది. అప్పుడు దీపాల వెలుతురులో గోళ్లు కత్తిరించడం ప్రమాదకరం. ఒక్కసారి తప్పుగా కత్తిరిస్తే వేళ్లకు గాయం అయ్యే అవకాశం ఉండేది. అందుకే రాత్రిపూట గోళ్లు కత్తిరించకూడదని చెప్పారు. ఇది పూర్తిగా భద్రతతో సంబంధం ఉన్న విషయం. సాయంత్రం అయ్యాక మన శరీరం నిద్రపోవడానికి తయారవుతుంది. రోజంతా పని చేసి అలిసిపోయిన శరీరం అప్పుడు రెస్ట్ తీసుకోవాలనుకుంటుంది. అలాంటి టైమ్‌లో పదునైన వస్తువులు పట్టుకోవడం, జాగ్రత్తగా చేయాల్సిన పనులు చేయడం మంచిది కాదు. గోళ్లు కత్తిరించడం అంటే చాలా శ్రద్ధగా చేయాల్సిన పని. అలసటగా ఉన్నప్పుడు సరిగ్గా చేయకపోతే ప్రమాదం జరిగే ఛాన్స్ ఉంది. గోళ్లు కత్తిరించినప్పుడు చిన్న చిన్న ముక్కలు కింద పడతాయి. వాటికి బ్యాక్టీరియా లేదా దుమ్ము అంటుకుని ఉండొచ్చు. పగటిపూట లైట్ లో అవి బాగా కనిపిస్తాయి కాబట్టి వాటిని తీసి పారేయొచ్చు. కానీ రాత్రిపూట మంచం మీద కూర్చొని గోళ్లు కత్తిరిస్తే అవి అక్కడే పడిపోతాయి. పొరపాటున అవి మనం తినే ఆహారంలో కలిసిపోయే ఛాన్స్ ఉంది. అలా జరిగితే ఆరోగ్యం పాడవుతుంది. అంతేకాదు ఆ గోళ్ల ముక్కలకు చీమలు, చిన్న పురుగులు కూడా వస్తాయి. రాత్రిపూట గోళ్లు కత్తిరించకూడదనే సలహా కేవలం మూఢనమ్మకం కాదు. దీనివెనుక భద్రత, పరిశుభ్రత, ఆరోగ్యం, శారీరక స్థితి అన్నీ మిళితమై ఉన్నాయి. పగటిపూట వెలుతురులో గోళ్లు కత్తిరించడం వల్ల గాయాల ప్రమాదం తగ్గుతుంది. అదనంగా పరిశుభ్రంగా ఉండే అవకాశం కూడా ఎక్కువ. నేలపై కాగితం లేదా బట్టను పరచి ఆపై కత్తిరిస్తే గోళ్లు ఒక్కచోటే చేరుతాయి. మన పెద్దల సూచనను నిర్లక్ష్యం చేయకుండా వెలుతురు ఉన్న సమయంలో గోళ్లు కత్తిరించటం మంచి అలవాటు.

# జుట్టు రాలడం ఆగాలంటే ఈ నీళ్లు తాగాల్సిందే..! ఇది మంచి టానిక్ లా పని చేస్తుంది..!



ప్రతి ఒక్కరికి ఆరోగ్యంగా మెరిసే జుట్టు కావాలని ఉంటుంది. ఈ రోజుల్లో జుట్టు రాలడం, పెరగకపోవడం, బలహీనత వంటి సమస్యలు చాలా మందిలో కనిపిస్తున్నాయి. ఇలాంటి సమయంలో సహజమైన మునగ ఆకుల నీరు బాగా ఉపయోగపడుతుంది. దీన్ని తాగడం వల్ల జుట్టు బలంగా మారుతుంది. మునగ ఆకులు విటమిన్ %ూ, జ, జు, దీ% లను అందిస్తాయి. ఇందులో ఐరన్, జింక్, అమైనో ఆమ్లాలు కూడా ఉంటాయి. ఇవి అన్ని కలిసి జుట్టు మూలాలను బలంగా మార్చడంలో సహాయపడతాయి. ఆకులలో ఉండే పోషకాలు జుట్టు ఎదుగుదలకు అవసరమైన సహజ మార్గం అందిస్తాయి. మునగ గింజలు కూడా శక్తివంతంగా పనిచేస్తాయి. మునగ ఆకుల నీటిని తాగడం వల్ల శరీరానికి శక్తి వస్తుంది. జీర్ణక్రియ మెరుగవుతుంది. తల చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. జుట్టు బలంగా, మెత్తగా, ప్రకాశవంతంగా మారుతుంది. తలలో కొత్త జుట్టు మొదలవుతుంది. ఇది సాధారణంగా రసాయనాలు వాడకుండా చక్కగా పెరిగే సహజ మార్గం. గుప్పెడు తాజా మునగ ఆకులను తీసుకొని శుభ్రంగా కడగాలి. వీటిలో ఉండే మురికి తొలగించాలి. తరువాత రెండు కప్పుల నీటిని మరిగించాలి. నీరు మరిగిన తర్వాత అందులో ఆకులను వేసి 10 నిమిషాలు ఇంకా మరిగించాలి. తరువాత వడకట్టి నీరు చల్లార్చి తాగాలి. దీనిని ఖాళీ కడుపుతో తీసుకుంటే బాగా పని చేస్తుంది. మునగకాయలను చిన్న ముక్కలుగా రెండు కట్ చేసుకోవాలి. ఇప్పుడు రెండు కప్పుల నీటిని మరిగించి అందులో ఈ ముక్కలు వేసి 10 నిమిషాలు మరిగించాలి. తరువాత వడకట్టి చల్లబర్చాలి తాగాలి. ఉదయం ఖాళీ కడుపుతో తాగాలి. ఒక కప్పుతో మొదలుపెట్టి, క్రమంగా రెండు కప్పుల వరకు తీసుకోవచ్చు. రుచి సరిగా అనిపించకపోతే తేనె లేదా నిమ్మరసం కొద్దిగా వేసుకోవచ్చు. దీన్ని వారంలో మూడుసార్లు తాగినా సరిపోతుంది. క్రమంగా రెండు నెలలు తాగితే మంచి ఫలితాలు కనిపిస్తాయి. మునగ నీటిని తాగడమే కాకుండా.. తల కడుక్కోవడానికి కూడా వాడొచ్చు. తలపై ఈ నీటిని పోస్తే తల చర్మం చల్లగా ఉంటుంది. దీంతో తలలో రక్త ప్రసరణ మెరుగవుతుంది. జుట్టు బలంగా మారుతుంది. మునగ నీటిలో విటమిన్ ఎక్కువగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. శరీరంలో ఉన్న విషాలను బయటకు పంపుతుంది. చర్మానికి మెరుపు తీసుకువస్తుంది. జుట్టు ఎదుగుదల క్రమంగా మెరుగవుతుంది.

# ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి ఉ పెట్రోల్ బంక్ యజమానులతో సమావేశం

నో హెల్మెట్ ఉ నో ఫ్యూయల్



**మహబూబ్ నగర్. జనవరి 06 (అఖండ భూమి న్యూస్):** జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపిఎస్ ఆదేశాల మేరకు మంగళవారం మహబూబ్‌నగర్ టౌన్ పరిధిలోని పెట్రోల్ బంక్ యజమానులతో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ భగవంత్ రెడ్డి మాట్లాడుతూ, హెల్మెట్ ధరించకుండా వచ్చిన ద్విచక్ర వాహనదారులకు పెట్రోల్ పోయకూడదని పెట్రోల్ బంక్ యజమానులకు సూచించారు. హెల్మెట్ ధరించడం వల్ల ప్రాణ రక్షణ సాధ్యమవుతుందని, రోడ్డు ప్రమాదాల్లో తల గాయాల వల్ల జరిగే మృతులను గణనీయంగా తగ్గించవచ్చని ఆయన వివరించారు. ఌ "నో హెల్మెట్ ఉ నో ఫ్యూయలు అనే నినాదంతో అన్ని పెట్రోల్ బంకుల్లో స్పష్టమైన బోర్డులు ఏర్పాటు చేసి, ఇకపై హెల్మెట్ లేకుండా వచ్చిన ద్విచక్ర వాహనదారులకు పెట్రోల్ పోయరాదని పెట్రోల్ బంక్ యజమానులకు స్పష్టమైన సూచనలు ఇవ్వడం జరిగింది. దీని ద్వారా ద్విచక్ర వాహనదారుల్లో అవగాహన పెరిగి రోడ్డు భద్రత మరింత మెరుగుపడుతుందని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ప్రతి పౌరుని బాధ్యత అని, ప్రజల భద్రత దృష్ట్యా పెట్రోల్ బంక్ యజమానులు పోలీస్ శాఖకు సంపూర్ణంగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది, పెట్రోల్ బంక్ యజమానులు పాల్గొన్నారు.